


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 320, పేజీలు - 08

శనివారం, ఏప్రిల్ 12, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఫ్యూచర్‌సిటీ వరకు మెట్రో

### - అధికారులకు రేవంత్‌రెడ్డి ఆదేశాలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో సేవలను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు.

### మెట్రోను మీర్ ఖాన్ పేట వరకు పొడిగించాలి

ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్ ఖాన్ పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరం అయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు.

### కేంద్రం అనుమతులు కొరకు నిరంతరం ప్రయత్నించాలి

హెచ్ఎండీఏ, ఎఫ్ఎస్డీఏ (ఫ్యూచర్ సిటీ డెవెలప్మెంట్ అథారిటీ)లు సంయుక్తంగా ఈ రూట్ మెట్రో విస్తరణ బాధ్యత తీసుకోవాలని సీఎం అన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి

2లో..

## మళ్లీ ఎన్డీఏలోకి అన్నాడీఎంకే

### - తమిళనాడులో పొలిటికల్ ట్విస్ట్



**చెన్నై/ న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తమిళనాడు రాజకీయాల్లో భారీ ట్విస్ట్ చోటు చేసుకుంది. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ, ఏఐడీఎంకే, ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకొని ఎన్డీఏ కూటమిగా ఏర్పడబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. 2026లో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తామంతా కలిసే

2లో..

## ఢిల్లీలో గాలి దుమారం

### - 15 విమానాల దారి మళ్లింపు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** గత కొన్ని రోజులుగా తీవ్రమైన వేడితో అల్లాడుతున్న దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారింది. శుక్రవారం సాయంత్రం ఢిల్లీ, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్లోని అనేక ప్రాంతాలలో బలమైన గాలులతో కూడిన దుమ్ము తుపాను

2లో..



## రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు

### - కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

- రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి పాల్పడుతోందన్న కేటీఆర్
- రేవంత్ కు ఒక బీజేపీ ఎంపీ సహకరిస్తున్నారని ఆరోపణ
- ఒక బ్రోకరేజ్ కంపెనీతో సంప్రదింపులు కూడా జరిపారన్న కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కంచ గచ్చిబౌలిలోని నాలుగు వందల ఎకరాల భూముల్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా ఐసీఐసీఐ బ్యాంకుకు తాకట్టు పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్లో ఆయన ప్రెస్మీట్ పెట్టారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసారు. కంచ గచ్చిబౌలిలో ఉన్న నాలుగు వందల ఎకరాలు అటవీ భూమేనని సుప్రీంకోర్టు తీర్పు కూడా దాన్నే ధృవీకరించిందన్నారు. 400 ఎకరాలకు టీజీఐఐసీకి యజమాని కానే కాదని, కానీ తమ తమది కాని భూమిని టీజీఐఐసీ తాకట్టు పెట్టిందన్నారు. అసలు భూములు లేకుండా రుణాలు తీసుకునే వారిని చూశాం కానీ ఇలా తనవి కాని భూముల్ని ప్రభుత్వం తాకట్టు పెట్టిందని

2లో..

## భారతి రెడ్డి మీద అసభ్యకర వ్యాఖ్యలు బాధాకరం

### - వాళ్లను ఉరితీసినా తప్పులేదన్న వైఎస్ షర్మిల



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆస్తుల విషయంలో అన్న వైఎస్ జగన్, వదిన వైఎస్ భారతితో విభేదిస్తున్న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మరో విషయంలో మాత్రం వారికి అండగా నిలిచారు. ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో వదిన వైఎస్ భారతికి షర్మిల మద్దతు ప్రకటించారు. అంతే కాదు షర్మిలపై ఇలాంటి వ్యాఖ్యల వీడియోను చిత్రీకరించి షేర్ చేసిన యూట్యూబ్ ఛానల్ పైనా ఫైర్ అయ్యారు. భారతి రెడ్డి మీద సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు చాలా

2లో..

## ఆడవాళ్ల వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు

### - సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్

- ఏలూరు జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు
- తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటానని స్పష్టీకరణ
- ఆడపిల్లల క్యారెక్టర్ గురించి చెడుగా మాట్లాడడమేంటని ఆగ్రహం

**ఏలూరు (ప్రశ్న న్యూస్)** సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. తప్పులు చేసేవారి పట్ల చండశాసనుడిగా ఉంటానని తేల్చి చెప్పారు. సోషల్ మీడియా నేరస్థుల అడ్డాగా మారిపోయే పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మహిళలను గౌరవప్రదంగా బతకనివ్వాలని చేతనైతే విలువలు నేర్పించాలన్నారు. వైఎస్ భారతిపై చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసిన నేపథ్యంలో చంద్రబాబు కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. అంతే కాకుండా కులవృత్తులు చేసుకునే వారి ఇళ్లను చంద్రబాబు పరిశీలించారు. బీసీ వర్గానికి చెందిన నక్కబోయిన కోటయ్య ఇంటికి వెళ్లిన సీఎం, కోటయ్య పశువుల పాకను పరిశీలించారు.. గేదెల పెంపకం ద్వారా వచ్చే ఆదాయాన్ని అడిగి తెలుసుకున్నారు. త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో ఈచట్టం తెస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వచ్చాకే వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు.అంతే కాకుండా బీసీలకు ఉద్యోగాల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో

2లో..



## మూసీ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయండి

### - అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా మీర్ అలం ట్యాంక్‌పై నిర్మించనున్న బ్రిడ్జి సంబంధించి కన్సల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితోపాటు మీర్ ఆలం ట్యాంక్‌లో

2లో..

## ఆదరణ ఉన్నా.. తప్పని స్థితి

### - తెలంగాణలో జనౌషధి కేంద్రాలు పెంచాలని డిమాండ్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 'దేశ ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన మెడిసిన్ అందివ్వాలి తద్వారా వారి ఆరోగ్య సంరక్షణకు భరోసా ఇవ్వాలి' అనే ధ్యేయంతో 2008లో కేంద్ర ప్రభుత్వం 'భారతీయ జన ఔషధి పరియోజన' పథకానికి శ్రీకారం చుట్టింది. దేశ వ్యాప్తంగా వేలాది 'జన ఔషధి' కేంద్రాలను ప్రారంభించింది. 28 ఫిబ్రవరి 2025 నాటికి దేశవ్యాప్తంగా కేంద్రాల సంఖ్య 15,057గా నమోద్కెంది.వచ్చే ఏడాది మార్చి నాటికి ఆ సంఖ్యను 25,000కు పెంచాలని కేం ద్రం లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేవలం 199 కేంద్రాలు కేటాయించినప్పటికీ, వాటికి వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నది. సంఖ్యాపరంగా మన రాష్ట్రం దేశంలో 19వ స్థానంలో నిలుస్తున్నది. కేంద్రాల్లో లభించే జనరిక్ మెడిసిన్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నప్పటికీ, డిమాండ్‌కు తగిన విధంగా కేంద్రం రాష్ట్రంలో కేంద్రాల సంఖ్యను పెంచడం లేదు. దేశవ్యాప్తంగా 15,057 జన్ ఔషధి కేంద్రాల సంఖ్య ప్రకారం ప్రతి 10 లక్షల జనాభాకు 11 కేంద్రాలు అందుబాటులో ఉన్నట్లు లెక్క. కానీ తెలంగాణకు కేటాయించిన 199 కేంద్రాల పరంగా చూస్తే ప్రతి 10 లక్షల జనాభాకు కేవలం 2.4 కేంద్రాలు ఉన్నట్లు తేలింది. రాష్ట్రంలో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ప్రజల నుంచి వ్యక్తమవుతున్నది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఏర్పా టు చేసిన జన ఔషధి కేంద్రాల్లో తెలంగాణ వాటా కేవలం 1శాతం అయిన ప్పటికీ, ఆ కేంద్రాల్లో వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతుండడం విశేషం. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 1,427, గుజరాత్‌లో 943, మహా రాష్ట్రలో 784 కేంద్రాలు అందుబాటులో

2లో..

## పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వేలాది ఎకరాలను విక్రయించింది

- వేల కోట్ల రూపాయల కమీషన్ పోయిందని కేటీఆర్‌కు అక్కసు
- కంచ గచ్చిబౌలి భూముల గురించి పదేళ్లు ఎందుకు పోరాడలేదని ప్రశ్న
- కోకాపేటలో వేలాది ఎకరాలను విక్రయించారని ఆగ్రహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బిల్లీరావుతో కుదుర్చుకున్న వేల కోట్ల రూపాయల కమీషన్ ఒప్పందం చేజారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆక్రోశంతో మాట్లాడుతున్నారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వేలాది ఎకరాల భూమిని విక్రయించారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాల భూమిని

2లో..

## రామరాజ్యం తేవాలన్నది నా ఆకాంక్ష

### - అదే స్ఫూర్తితో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం



**కడప (ప్రశ్న న్యూస్)** కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి వారి దివ్య సన్నిధి, వేలాది భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రోచ్చారణలతో మార్మోగింది. అత్యంత వైభవోపేతంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది.

2లో..

## ఏడాదిన్నర పాలనలో పుష్ప, హైడ్రా, మూసీ తప్ప ఏమీలేదు

- తెలంగాణలో అసమర్థ, అవినీతి, అసత్య ప్రభుత్వం నడుస్తోందని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోందన్న ధర్మపురి అర్వింద్

2లో..



## ఫ్యూచర్‌సిటీ వరకు మెట్రో

మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్లను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

### ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సమీక్ష

రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్‌హెచ్ఏఐ) పంపించాలని సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరా తీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించడం లేదని అధికారులు సీఎంకు వివరించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ ఎన్డీఏలోకి అన్నాడీఎంకే

పోటీ చేస్తామని వివరించారు. అంతేకాదండోయ్ ఎన్డీఏ కూటమి నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థిగా అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి పేరును కూడా ఖరారు చేశారు. ఏఐడీఎంకేకు ఎలాంటి షరతులు పెట్టకుండానే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడు పర్యటనలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే తాజాగా చెన్నై వెళ్లిన ఆయన అన్నాడీఎంకే, బీజేపీ పార్టీ నేతలతో కలిసి సమావేశం అయ్యారు. ఈక్రమంలోనే అనేక విషయాలపై చర్చించుకుని తాము పొత్తు పెట్టుకుంటున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా చెన్నైలోనే ఓ మీడియా సమావేశం ఏర్పాటు చేసిన అమిత్ షా.. ఓవైపు అన్నాడీఎంకే చీఫ్ పళని స్వామిని మరోవైపు అన్నామలైని కూర్చోబెట్టుకుని మరీ ఎన్డీఏతో ఏఐడీఎంకే పొత్తును ప్రకటించారు. 2026 ఎన్నికల్లో కలిసే పోటీ చేస్తామని.. ఎన్డీఏ ముఖ్యమంత్రి అభ్యర్థి పళని స్వామి అని వివరించారు. అలాగే మిగతా సీట్ల పొత్తుపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని అన్నారు.అలాగే 1998వ సంవత్సరంలో అప్పటి సీఎం జయలలిత నేతృత్వంలో బీజేపీ, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పాటైనప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన విషయాన్ని అమిత్ షా గుర్తు చేశారు. అంతేకాకుండా తమతో పొత్తుకు ఏఐడీఎంకే ఎలాంటి షరతులూ విధించలేమని స్పష్టం చేశారు. అది మాత్రమే కాకుండా అన్నాడీఎంకే పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తాము తలదూర్చమని వెల్లడించారు. ఈ పొత్తు ఏఐడీఎంకేతో పాటు ఎన్డీఏకు మేలు చేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ రెండు పార్టీలు పొత్తు పెట్టుకోవడం ఇదే తొలి సారు కాదు. గతంలో కూడా బీజేపీ-ఏఐడీఎంకేలు జతకట్టే పోటీ చేశాయి.

## ఢిల్లీలో గాలి దుమారం

సంభవించింది. ప్రతికూల వాతావరణం కారణంగా విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఈదురు గాలుల కారణంగా ఢిల్లీకి రాకపోకలు సాగించే 15 విమానాలను దారి మళ్లించాల్సి వచ్చింది. ఎయిర్ ఇండియా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ భారీ ఉరుములు, ఈదురు గాలుల కారణంగా ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపారు. ఇండిగో మరియు స్పైస్‌జెట్ విమాన సర్వీసులు కూడా వాతావరణం కారణంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆయా సంస్థలు పేర్కొన్నాయి.దుమ్ము తుపాను కారణంగా పంటలకు, బలహీనమైన నిర్మాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, ప్రయాణాలు చేయకుండా ఉండాలని సూచించింది. చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని, కాంక్రీట్ నేలపై పడుకోవద్దని, కాంక్రీట్ గోడలకు ఆనుకోవద్దని సూచించారు. విద్యుత్ పరికరాలను అన్‌ప్లగ్ చేయాలని, నీటి వనరుల నుంచి వెంటనే బయటకు రావాలని అధికారులు హెచ్చరించారు. దుమ్ము, శిథిలాలు గాలికి ఎగిరిపడుతూ వాహనాలపై భవనాలపై కమ్ముకున్నాయి. గురుగ్రామ్‌లో తీవ్రమైన గాలి దుమారం సంభవించింది. ఢిల్లీలోని లోధి గార్డెన్‌తో సహా అనేక ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఢిల్లీ గేట్ ప్రాంతంలో ఒక చెట్టు ఆగి ఉన్న మోటార్‌సైకిల్‌పై పడింది.ఢిల్లీలో తేలికపాటి జల్లులు కురిశాయి, దీని కారణంగా వాతావరణం చల్లబడింది. సోమవారం నాడు హస్తినలో గరిష్ఠ ఉష్ణోగ్రత ఈ సీజన్‌లో మొదటిసారిగా 40 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది. అటు, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్న ముంబయి ఇండియన్స్ ఆటగాళ్లు కూడా గాలి దుమారం కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వెంటనే మైదానం వీడి డగౌట్ వద్దకు పరుగులు తీశారు.

## ఆడవాళ్ల వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు

34 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. జిల్లాల వారీగా బీసీ భవన్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని.. బీసీ వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో బీసీ విద్యార్థుల కోసం సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. టీడీపీకి మొదటి నుంచి బీసీలే వెన్నెముక అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని.. ఈ ఏడాది లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. త్వరలోనే అందరికీ తల్లికి వందనం అందిస్తామని చెప్పారు. మే నెల నుంచి రైతులకు విడతల వారీగా రూ.20 వేలు అందజేస్తామని వివరించారు. పీ-4తో సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. 10 మంది సంపన్నులు 20 మంది పేదలకు చేయూతనివ్వాలన్నదే తమ అభిమతం అని వివరించారు. ఆగిరిపల్లిలో 206 పేద కుటుంబాలను గుర్తించామని, అర్హులందరికీ స్థలం ఇచ్చి ఇల్లు కట్టాకే మళ్లీ ఓట్లు అడుగుతామన్నారు. కోర్టు సమస్యలు పరిష్కరించి త్వరలోనే చింతలపూడి ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు.

## భారతి రెడ్డి మీద అసభ్యకర వ్యాఖ్యలు బాధాకరం

బాధాకరమని షర్మిల ట్వీట్ చేశారు. ఇలాంటి నీచపు కామెంట్స్ తీవ్రవాదంతో సమానం అన్నారు. ఈ సైకో గాళ్లను నడి రోడ్డు మీద ఉరి తీసినా తప్పులేదన్నారు. తప్పుడు కూతలు కూసిన వెధవలను, రేటింగ్స్ కోసం ఎంటర్ టైన్ చేసే యూట్యూబ్ ఛానళ్లపై కఠిన చర్యలు ఉండాల్సిందే అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని సాటి మహిళగా డిమాండ్ చేస్తున్నా అన్నారు.సమాజం ఇలాంటి మకిలి చేష్టలను హర్షించదని షర్మిల తెలిపారు.

పార్టీ వాళ్లైనా, ఎంతటి వాళ్లైనా శిక్ష పడాల్సిందేనన్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడే నీచపు వ్యవస్థ ఒక్క మన రాష్ట్రంలోనే ఉందని, ఈ విష సంస్కృతికి బీజం వేసింది వైసీపీ,టీడీపీలే అన్నారు. సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెట్టే సైతాన్ సైన్యానికి రెండు పార్టీలే ఆదర్శమన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఉచ్ఛం, నీచం, మానం, మర్యాద లేకుండా ప్రవర్తించారని విమర్శించారు. రక్త సంబంధాన్ని మరిచారన్నారు. రాజకీయ కక్ష్యతో కుటుంబాలను రోడ్డు మీదకు లాగారని, మనిషి పుట్టుకను అనుమానించి రాక్షసానందం పొందారని షర్మిల గుర్తుచేసుకున్నారు. అన్యం పుణ్యం ఎరుగని పసి పిల్లలను సైతం గుంజారన్నారు. అక్రమ సంబంధాలు అంటగట్టారని, మీరు పెంచి పోషించిన కాలకేయులే ఇప్పుడు వ్యవస్థను భ్రష్టు పట్టించారని వారికి గుర్తుచేశారు. ఈ దారుణ సంస్కృతిని వెలివేయడానికి అన్ని పార్టీలు ముందుకు రావాలని కోరారు.

## ఆదరణ ఉన్నా.. తప్పని స్థితి

ఉన్నాయి. చివరి స్థానాల్లో మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాలు నిలిచాయి.ప్రస్తు తం మేఘాలయలో 47, నాగాలాండ్‌లో 46 కేంద్రాల ద్వారా వినియోగదారులకు జనరిక్ మెడిసిన్ లభిస్తున్నది. దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడులో 337, కర్ణాటక 473, ఆంధ్రప్రదేశ్ 276, తెలంగాణలో 199 జన ఔషధి కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. చివరి స్థానంలో కేరళ ఉంది. ఇక్కడ కేవలం 103 కేంద్రాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఔషధి కేంద్రాల్లో లభించే ఒక్కో జనరిక్ మెడిసిన్‌పై వినియోగదారులకు 50 శా తం నుంచి 90శాతం రాయితీ లభిస్తుంది. ఇక్కడ లభించే మెడిసిన్ వందశాతం డబ్ల్యూహెచ్‌వో నిర్దేశించిన గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ (జీఎంపీ), భారత అక్రిడిటిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ (ఎన్ఏబీహెచ్) నాణ్యతా ప్రమాణాలతో తయారు చేసినవి కావడంతో కేంద్రాలకు రోజురోజుకూ మెడిసి న్‌కు ఆదరణ పెరుగుతున్నది.
ఈ కేంద్రా లు ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్నాయి. కేంద్రాలతో ఔత్సాహిక వ్యాపారులకు సైతం చేయూతనివ్వడం జన ఔషధి పథక లక్ష్యాల్లో ఒక లక్ష్యం.

## రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు

మండిపడ్డారు. 400 ఎకరాల భూమి విలువ 5,239 కోట్లు అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెప్పిందని కేటీఆర్చెప్పారు. కానీ అదే భూమి విలువ 30 వేల కోట్లు అని రెవెన్యూ శాఖ చెప్పిందన్నారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని ఆరోపించారు. తమది కాని భూమిని టీజీఐఐసీ ఎలా తాకట్టు పెట్టినా ద్దుందని ప్రశ్నించారు.ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా బ్యాంక్ లోన్ ఇచ్చిందన్నారు. లిటికేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకరేజీ సంస్థ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచిత లబ్ధి చేకూరుస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నామని కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.అప్పు సృష్టించి ఇప్పించినందుకు బ్రోకరేజ్ సంస్థగా 'ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్స్ ప్రైవేటు లిమిటెడ్' వ్యవహరించిందని కేటీఆర్ తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం 170 కోట్లు చెల్లించిందన్నారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందని కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్‌కు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను ఐటీ, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ కి కేటాయించింది. ఆ భూములను టీజీఐఐసీ ద్వారా తాకట్టు పెట్టించి, 2024 డిసెంబర్‌లో రేవంత్ సర్కారు 10,000 కోట్ల అప్పు తెచ్చిందని చెబుతోంది.

## పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వేలాది ఎకరాలను విక్రయించింది

తమ అనుయాయులకు కట్టబెట్టిందని ఆయన దుయ్యబట్టారు. కంచ గచ్చిబౌలి భూముల గురించి గత పదేళ్లలో ఎందుకు పోరాడలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములు కోర్టు వివాదంలో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుప్రీంకోర్టులో పోరాడి 400 ఎకరాలను సాధించిందని, లేకుంటే అవి ఐఎంజీ చేతికి వెళ్లేవని అన్నారు. కోకాపేటలో వేల ఎకరాలను రూ. 100 కోట్లకు ఎకరం చొప్పున విక్రయించలేదా అని మహేశ్ కుమార్ గౌడ్ నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలాది ఎకరాలను విక్రయించినప్పుడు పర్యావరణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో కంపెనీలు వస్తే రాష్ట్రంలో లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని ఆయన అన్నారు.

## ఏడాదిన్నర పాలనలో పుష్ప, హైడ్రా, మూసీ తప్ప ఏమీలేదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రేవంత్ రెడ్డిని కేసీఆర్ జైల్లో వేశారని, కానీ రేవంత్ రెడ్డి కనీసం బీఆర్ఎస్ నేతలపై ఆ ప్రయత్నం కూడా చేయడం లేదని నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు ధర్మపురి అర్వింద్ అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణలో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో పుష్ప, హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల అంశం తప్పితే ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలో అసమర్థ, అవినీతి, అసత్య ప్రభుత్వం నడుస్తోందని ధ్వజమెత్తారు. ఆర్థిక క్రమశిక్షణ లేని జీరో పరిపాలన సాగుతోందని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, విద్యా భరోసా కార్డు, చేయూత, ఆరోగ్యశ్రీ, తులం బంగారం ఇలా అన్ని హామీలను విస్మరించారని అన్నారు. రోజురోజుకూ రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోతోందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కన ఉన్న దొంగలే ఇప్పుడు రేవంత్ రెడ్డి పక్కన ఉన్నారని ఆరోపించారు.తెలంగాణలో ప్రతిపక్షం ఫామ్ హౌస్‌లో పడుకుందని ఎద్దేవా చేశారు. అలాంటప్పుడు ప్రతిపక్ష పదవిని ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవస్థను విధ్వంసం చేసి దోచుకు తిన్నారని ఆరోపించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపెట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను తెలంగాణలో కాళ్లు పెట్టనివ్వనని రేవంత్ రెడ్డి ఇటీవల అహ్మదాబాద్ లో వారి పార్టీ సమావేశంలో అన్నారని గుర్తు చేశారు. కానీ, తాజాగా మల్క కొమురయ్య, అంజిరెడ్డి కాళ్లు పెట్టేశారని వ్యాఖ్యానించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేసి ఢిల్లీకి పంపించడం తప్పితే, అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబం మీద చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డిని మార్చాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలు చూస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు.

## మూసీ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయండి

వివిధ చోట్ల ఐలాండ్‌లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు.సింగపూర్‌లోని గార్డెన్స్ బై ది బేను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండేలా కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్ ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలని సూచించారు. బోటింగ్‌తో పాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటులో ఉండాలని ప్రస్తావించారు. ట్యాంక్‌లో నీటిని శుద్ధి చేయటంతోపాటు ఐలాండ్ అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యం - పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మీర్ అలం ట్యాంక్‌లో నీటి లభ్యత, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రత ముందుగానే అంచనా వేసుకొని భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీతోపాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఈలోగా అందుకు అవసరమైన పూర్తి స్థాయి సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ సిద్ధం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మీర్ అలం బ్రిడ్జితో పాటు ఈ ఐలాండ్ జోన్ పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ అభివృద్ధి ప్రణాళికలు దృష్టిలో పెట్టుకొని జంతు ప్రదర్శనశాలను అప్‌గ్రేడ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే జూ అధికారులతో సంప్రదింపులు జరిపి నిబంధనల ప్రకారం అప్‌గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని రకాల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం చెప్పారు. ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రామరాజ్యం తేవాలన్నది నా ఆకాంక్ష

ఈ పవిత్ర వేడుకలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు ప్రత్యక్షంగా పాల్గొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి వారి దివ్య సన్నిధి, వేలాది భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రోచ్చారణలతో మార్మోగింది. అత్యంత వైభవోపేతంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది.ఈ పవిత్ర వేడుకలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు ప్రత్యక్షంగా పాల్గొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యాన్ని స్థాపించడమే నా చిరకాల ఆకాంక్ష" అని చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. రామరాజ్యం అంటే కేవలం ఒక పదం కాదు, అది సుపరిపాలనకు, సర్వజన సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం. "సాక్షాత్తూ శ్రీరాముడి పాలన ఎలా ఉండేదో, అలాంటి ఆదర్శవంతమైన, ప్రజారంజకమైన పాలనను అందించడమే నా లక్ష్యమని చంద్రబాబు అన్నారు.రాముడి స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగు నింపాలి, ప్రతి ఒక్కరికీ మేలు చేయాలి" అని చంద్రబాబు తన సంకల్పాన్ని వెల్లడించారు. ఆదర్శ దాంపత్యానికి ప్రతీకలైన సీతారాముల కల్యాణాన్ని ఒంటిమిట్టలో జరుపుకోవడం వెనుక ఉన్న ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భద్రాచలంలో రాములోరి కల్యాణాన్ని అధికారికంగా నిర్వహించే సంప్రదాయాన్ని గుర్తుచేసుకుంటూ, రాష్ట్ర విభజన అనంతరం ఒంటిమిట్ట క్షేత్రానికి ఆ ప్రాధాన్యతను కల్పించాలని తాను దృఢంగా నిశ్చయించుకున్నట్లు తెలిపారు. "విభజన తర్వాత, మన సంస్కృతీ సంప్రదాయాలకు నిలయమైన ఒంటిమిట్టలో కోదండరాముడి కల్యాణాన్ని అత్యంత వైభవంగా జరపాలని ప్రభుత్వపరంగా నిర్ణయించాం. అప్పటి నుంచి ఈ ఆలయ సమగ్రాభివృద్ధికి అడుగులు వేశాం. ఇందులో భాగంగానే, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరిధిలోకి ఈ ఆలయాన్ని తీసుకువచ్చి, మరింత ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.ఒంటిమిట్టను కేవలం ఒక పుణ్యక్షేత్రంగానే కాకుండా, ఒక ప్రధాన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. "టెంపుల్ టూరిజంలో భాగంగా ఒంటిమిట్ట ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఇప్పటికే ఆలయం పక్కనే ఉన్న పెద్ద చెరువు సుందరీకరణ పనులు ప్రారంభించాం. ఇక్కడికి వచ్చే భక్తులు, పర్యాటకులు రెండు మూడు రోజులు ప్రశాంతంగా గడిపేందుకు వీలుగా అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. దేవాలయాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, "దేవాలయాలు మన అపురూప వారసత్వ సంపద. అవి మన సంస్కృతికి, కుటుంబ వ్యవస్థకు పునాదులు. ప్రపంచంలో మరే దేశానికీ లేని ఈ గొప్ప సంపదను కాపాడుకుని, భవిష్యత్ తరాలకు అందించడం మనందరి విధి" అని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ గురించి తన స్వప్నాన్ని పంచుకున్నారు.

## ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు
# స్వర్ణ కిరీటాలు



ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయానికి సుమారు రూ.6.60 కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను, పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులతో కూడి శుక్రవారం నాడు విరాళంగా అందించారు.దాదాపు 7 కేజీల బంగారంతో తయారు చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాత అందించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు.

## విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన
## మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి:** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య మ ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమికృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ తెలిపారు.మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమా లను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జె.రంగా రెడ్డి, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాశ్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్. శంకర్, వివిధ ప్రజా ప్రతినిధు లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సలేశ్వరం జాతర షురూ

**నాగర్ కర్నూలు** తెలంగాణ అమరనాథ్ యాత్రగా గుర్తింపు పొందిన సలేశ్వరం జాతర నేడు ప్రారంభమైంది. నేటి నుంచి మూడు రోజులపాటు నల్లమల అభయారణ్యంలోని సళేశ్వరం జాతర జరగనుంది. వస్తున్నాం లింగమయ్యా అంటూ పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. లోయ గుహలో వెలసిన లింగమయ్యను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరానున్నారు. అయితే గతంలో జరిగిన ప్రమాదాలు, అభయారణ్యంలోని వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా జాతరకు మూడు రోజులు మాత్రమే భక్తులకు అనుమతి ఇస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నెల 13వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే భక్తులను అడవిలోకి అనుమతించనున్నట్లు అధికారులు ప్రకటించారు. హెల్త్, ఇతరత్రా శాఖల సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది మూడు రోజులు పాటు మాత్రమే జాతరకు అనుమతిని ఇస్తున్నామని చెప్పారు. సలేశ్వరంలో లింగమయ్యను దర్శించుకోవాలంటే భక్తులు కిలోమీటర్ల మేర కాలినడకన కొండలు, గుట్టలు దాటుకుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటుంది. ప్రకృతి రమణీయతను ఆస్వాదించడానికి, పుణ్యక్షేత్రముగా ప్రసిద్ది గాంచిన సలేశ్వరం జాతర పేరుతో సంవత్సరానికి ఒక్కసారే అనుమతి ఇస్తున్నారు. అయితే.. ఏపీ, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు.

## బద్వేలులో 54 బస్తాల
# రేషన్ బియ్యం స్వాధీనం

**- ఒకరి అరెస్టు**

**బద్వేలు** బద్వేలు పట్టణం ఆంజనేయ నగర్ లోని ఓ ఇంట్లో 54 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు ఈ కేస్ కు సంబంధించి ఒకరిని అరెస్టు చేశారు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ గోడౌన్ కు తరలించారు అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు కాగా చాలా సంవత్సరాలుగా అతను రేషన్ బియ్యాన్ని సేకరించి తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు కాగా బద్వేలు పట్టణంలో సునీల్ అనే వ్యక్తి అతని సోదరులు రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలించడంలో ఆరితేరి పోయారు ఈ విషయం అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం

### జిల్లాలో నెల రోజుల పాటు

## 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**



**నల్గోండ** నల్లగొండ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో దృష్టిలోపెట్టుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిదే జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని వెల్లడించారు.

## కుటుంబ గొడవలతో దంపతుల ఆత్మహత్య

**యాదాద్రి-భువనగిరి** రామన్నపేట (మం) నిదానపల్లి గ్రామంలో విషాదంనెలకొంది. జినుకల కావ్య అనే మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మరణాన్ని తట్టుకోలేక భర్త ఆంజనేయులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ గొడవ నేపథ్యంలోనే ఘటన జరిగింది.

## రైతులను ముంచిన ఆకాల వర్షాలు

**నల్గోండ** ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నిన్న సాయంత్రం నుంచి రాత్రి 9 గంటల వరకూ భారీ గాలి దుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. పలుచోట్ల అన్నదాతలను కంటిమీద కునుకు లేకుండా చేసింది. తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని మోత్కూరు, గుండాల ప్రాంతాల్లోని వ్యవసాయం మార్కెట్లలో ఆరబోసిన వరి ధాన్యం, అకాల వర్షానికి తడిసి ముద్దయింది. కొన్నిచోట్ల ధాన్యం వరదలో కొట్టుకపోయింది. మోత్కూరు, గుండాల, ఆత్మకూరు, నాగారం, సంస్థాన్ నారాయణపురం పరిధిలోని ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాల్లో వరి ధాన్యం తడిసింది. మరో నాలుగు, ఐదు రోజుల్లో తూకం వేయాల్సిన వరి ధాన్యం.. కళ్ళముందే తడిసి ముద్దవ్వడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతం అయ్యారు......

## పెద్దపల్లి జిల్లాకు భూకంపం : హెచ్చరిక.?

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లాకు భూకంప హెచ్చరిక జారీ చేశారు ఈనెల గురువారం నుంచి 17 మధ్య ఈ భూకంపం వచ్చే అవకాశం ఉన్నట్లు ఎపిక్ ఎర్త్ క్వేక్ రీసెర్చ్ ఎనాలసిస్ సెంటర్ తెలిపింది. దీని ప్రభావం పెద్దపల్లి జిల్లా రామగుండం పై ఉండే అవకాశం ఉన్నట్లు గుర్తించింది. రామగుండం లో భూకంపం సంభవించే అవకాశం ఉన్నట్లుగా ఆ సంస్థ తన ట్విట్టర్ లో పేర్కొంది. దీంతో పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతు న్నారు.కొద్దిరోజుల క్రితం బ్యాంకాక్, మయన్మార్ లలో సంభవించిన భూకంపం దాటికి భారీగా ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించిన విషయం పాఠకులకు తెలిసిందే.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం కు భూకంప హెచ్చరిక జారి కావడం పట్ల సర్వత్ర ఆందోళన నెలకొంది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో స్వల్ప భూకంపం జరిగిన దాని తీవ్రత అత్యధికంగా ఉండే అవకాశం ఉంది.రామగుండం పారిశ్రామిక ప్రాంతం పూర్తిగా సింగరేణి భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులు విస్తరించి ఉండటంతో ప్రమాద తీవ్రత అత్యధికం గా ఉండే అవకాశం ఉంటుందని సమాచారం.
భూకంప తీవ్రతపై ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

### సర్కారు సన్న బియ్యం

## ఎఫెక్ట్ దిగొస్తున్న సన్న బియ్యం రేట్లు

**హైదరాబాద్** క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు తగ్గిన రేటు ఇప్పటికే జిల్లాల్లో 80 శాతం సన్నబియ్యం పంపిణీ సన్న బియ్యం ధరలు దిగొస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ.6,500 నుంచి రూ.5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ.5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు. సప్లై పెరగడంతో వ్యాపారులు సన్న బియ్యం ధరలు తగ్గించారు.

**తగ్గుముఖం పడుతున్న ధరలు.** గత బీఆర్ఎస్పాలనలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని తినలేక పేదలు మార్కెట్ లో అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. దీంతో సన్న బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఉగాది పర్వదినం నాడు కాంగ్రెస్ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. మరోవైపు పంపిణీ చేసిన సన్న బియ్యం సైతం నాణ్యతా ఉండడంతో ఎన్నడూలేని విధంగా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునేందుకు రేషన్ షాపులకు ఎగబడ్డారు. ఇప్పటికే జిల్లాల్లో దాదాపు 80 శాతం వరకు పంపిణీ పూర్తయింది.

**ఉమ్మడి జిల్లాలో 29,28,549 మంది లబ్ధిదారులు.** రేషన్ కార్డు ఉన్న ఒక్కో లబ్ధిదారుడికి ప్రభుత్వం ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 29,28,549 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతినెలా 17,869 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనుంది. గతంలో దొడ్డు రకం బియ్యం పంపిణీ చేయడంతో వాటిని లబ్ధిదారులు రేషన్ డీలర్లకే అమ్ముకోవడంతో పెద్ద ఎత్తున రీ సైకిలింగ్ జరిగేవి. ప్రస్తుతం సన్న బియ్యం లబ్ధిదారులే వినియోగిస్తుండడంతో మార్కెట్ లో కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు.

**తగ్గిన సన్న రకం బియ్యం:** ప్రస్తుతం సన్న బియ్యానికి డిమాండ్ తగ్గడంతో క్వింటాల్ కొత్త బియ్యాన్ని రూ.5 వేల నుంచి రూ.6 వేల దాకా అమ్మారు. బీపీటీ సోనా రూ.5,400, ఆర్ఎన్ఆర్ రూ.5,400, హెచ్ఎంటీ రూ.5,600, జైశ్రీరాం రూ.5,500 దాకా విక్రయించారు. పాత బియ్యాన్ని రూ.5,800 నుంచి రూ.6,500 దాకా అమ్ముకున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నాయి. ఈనెలలోక్వింటాల్కురూ.400 నుంచి రూ.600 వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి.

## సింహాచలం చందనోత్సవంపై కలెక్టర్ సమీక్ష

**విశాఖపట్నం** ఈ నెల 30న జరిగే విశాఖ సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంపై జిల్లా కలెక్టర్ హరేంధ్రప్రసాద్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలని టిక్కెట్ల విక్రయం నుండి వాహనాల నిర్వహణ వరకు ప్రతీ అంశాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి అని పేర్కొన్నారు.ఏప్రిల్ 29 సాయంత్రం 6 గంటల నుంచి సాధారణ దర్శనాలు నిలిపివేత చేయనున్నారని,1000,300 ధరల టిక్కెట్ల విక్రయాన్ని అనుకూల ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు పాసుల జారీ చేయాలని, కొండపైకి, దిగువన భక్తుల రవాణా కోసం తగిన సంఖ్యలో ఖీఅ బస్సుల ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తాగునీటి, మజ్జిగ కేంద్రాలు, వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు.కంట్రోల్ రూమ్, సైన్ బోర్డులు, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు , పార్కింగ్ సమస్య నివారణకు అదనపు స్థలాల అభివృద్ధి చేయాలని తెలిపారు.

## స్టీల్ ప్లాంట్‌లో తాత్కాలిక కార్మికులను తొలగిస్తున్నారు

**విశాఖపట్నం** విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో గత మూడుమాసాల్లో 3వేలమందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులను స్టీల్ యాజమాన్యం అక్రమంగా తొలగించిందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు అన్నారు.గత నెలలో 1213 మందిని వి.ఆర్.ఎస్ మరియు పదవీవిరమణతో పర్మినెంట్ ఉద్యోగులను,ఆఫీసర్లను బయటకు పంపారని,కాంట్రాక్ట్ కార్మికులను 4వేల మందిని గత ఏడాది అక్టోబర్ 1వతేదీన ఒకేరోజు తొలగించేలా ముందుగా నిర్ణయించారని,30 ఏళ్లుగా పనిచేస్తున్నవారిని తొలగించడం విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికే తీవ్ర విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.విశాఖ స్టీల్‌ను ప్రైవేట్‌కు కట్టబెట్టే బాటలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పయనిస్తున్నదని మండిపడ్డారు.

## ధైర్యానికి ప్రతీక. శక్తిసామర్ధ్యాలకు ప్రతిరూపం.

# (హనుమజ్జయంతి సందర్భంగా)



హిందూ మత విశ్వాసాల ప్రకారం హనుమంతుని ఆరాధనకు మంగళవారం, శనివారం ఎంతో శ్రేష్టమైన రోజులు. అలాగే హనుమజ్జయంతిని కూడా భక్తులు పెద్ద పండుగలా జరుపుకుంటారు. హనుమజ్జయంతి ఏడాదిలో రెండుసార్లు ఎందుకు జరుపుకోవడం విశేషం. హనుమజ్జయంతి మంగళవారం లేదా శనివారాలలో వస్తే ఆ రోజును మహా పర్వదినంగా విశ్వసిస్తారు. హనుమజ్జయంతి శనివారం రావడం మరింత విశిష్టత సంతరించుకుందని పండితులు తెలిపారు

### ఏడాదిలో రెండు సార్లు హనుమజ్జయంతి

రామాయణం సుందరకాండలో వివరించిన ప్రకారం సీతను రావణుడు అపహరించినప్పుడు సీతాన్వేషణకై లంకకు బయలుదేరిన హనుమంతుడు సీతమ్మను వెతుకుతు చివరకు ఓ మంగళవారం తెల్లవారుజామున అశోకవనంలో సీతాదేవి ఆచూకీ కనుగొన్నాడు. ఆరోజు చైత్రమాసం, చిత్రా నక్షత్రం, పౌర్ణమి రోజు. సీతమ్మను కనుగొన్న ఆనందంలో హనుమంతుడు అశోక వనాన్ని ధ్వంసం చేసి, రావణ సైనికులను హతమారుస్తాడు. అనంతరం రావణాసురుని సైన్యం హనుమంతుని తోకకు నిప్పంటించగా ఆ తోకతో హనుమంతుడు లంకను దహనం చేస్తాడు. హనుమంతుడు రావణ సైన్యంపై విజయం సాధించినందుకు గుర్తుగా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజును హనుమంతుని విజయోత్సవంగా జరుపుకోవాలి. ఇది తెలియని వారు ఆ రోజును హనుమాన్ జయంతిగా జరుపుకుంటారు. ఇది ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో వస్తుంది.

### అసలైన హనుమజ్జయంతి ఇదే

నిజానికి హనుమజ్జయంతి వైశాఖ మాసం బహుళ పక్షంలో వచ్చే దశమి, పూర్వాభాద్ర నక్షత్రం రోజున నిర్వహించాలి. ఈ పండుగ సాధారణంగా ప్రతి సంవత్సరం మే నెల చివరిలో కానీ, జూన్ మొదటి వారంలో కానీ వస్తుంది. పురాణాల ప్రకారం శనివారమే అసలైన హనుమజ్జయంతి. హనుమంతుడుపై ఉన్న ఏకైక ప్రామాణికమైన గ్రంథం పరాశర సంహితలో కూడా ఈ విషయం నిర్ధరించారు. ఈ గ్రంథం ప్రకారం ప్రతి సంవత్సరం ఒకసారి మాత్రమే (అది మే చివరి వారంలో) హనుమంతుడు జయంతి ఉత్సవాలు జరుపుకోవాలి. ఈ రోజే అసలైన హనుమంతుని జయంతి.

### హనుమజ్జయంతి ఎలా పూజించాలి

హనుమజ్జయంతి రోజు హనుమకు తమలపాకుల దండను సమర్పించాలి. సింధూరంతో, తమలపాకులతో హనుమంతునికి అష్టోత్తర శతనామ పూజలు జరిపించాలి.

### ఎలాంటి నైవేద్యాలు హనుమకు ప్రీతికరం

హనుమంతునికి అరటిపండ్లు ప్రీతికరం. అందుకే హనుమజ్జయంతి రోజు హనుమకు అరటి పండ్లను సమర్పించాలి. అలాగే వడపప్పు, పానకం హనుమకు నివేదించాలి. ఇంకా హనుమంతునికి ఎంతో ఇష్టమైన వడమాల, అప్పాల మాల సమర్పిస్తే కార్యసిద్ధి, జయం లభిస్తాయని శాస్త్ర వచనం. బెల్లం, శనగలు, బూందీ లడ్డు కూడా హనుమంతునికి ప్రీతికరమైన ప్రసాదాలు. అలాగే ఈ రోజున ఎరుపు రంగు పండ్లను దానం చేయడం శుభప్రదంగా భక్తులు భావిస్తారు.



**హనుమజ్జయంతి శుభాకాంక్షలతో**
**రవికుమార్. సంతోజు**
**బడంగ్ పేట్. రంగారెడ్డి జిల్లా**

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

**విద్యపై శ్రద్ధ చూపితే భవిష్యత్ తరాలకు మీరు**

**బంగారమవుతారు : ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి**

**కేసులు నమోదైతే ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు సాధించినప్పటికీ అనర్హులే**

**బంగారం లాంటి మీ జీవితాలను నాశనం చేసుకోకండి**

**1.2 కిలోల గంజాయి పట్టివేత**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గంజాయి దందా నేరమని తెలిసిన వ్యాపారమే ధ్యేయంగా కొందరు గంజాయిని విక్రయదారులు జోరుగా అమ్మకాలు జరుపుతున్నారు. మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదవుతున్నా విక్రయదారులు మాత్రం విక్రయాలు మాత్రం ఆపడం లేదు. తాజాగా శుక్రవారం మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావల్ కోల్ చౌరస్తా వద్ద గంజాయి విక్రయించడానికి సిద్ధంగా ఉన్న ఉమార్ అలీ(27)ని అక్కడే విధులలో ఉండి రూట్ వాచ్ నిర్వహిస్తున్న ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు రాఘవేశ్వర్, వెంకటరెడ్డిలతో పాటు సిబ్బంది ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి ఆధ్వర్యంలో నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద విక్రయించడానికి సిద్ధంగా ఉన్న 1.2 కిలోల గంజాయి పట్టుకుని కేసు నమోదు చేశారు.

విద్యపై శ్రద్ధ చూపితే భవిష్యత్ తరాలకు మీరు బంగారమవుతారు : ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి మత్తు పదార్థాలను విక్రయించిన, సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి తెలిపారు. బంగారం లాంటి భవిష్యత్తు ఉన్న యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యపై శ్రద్ధ చూపితే భవిష్యత్ తరాలకు మీరు బంగారమవుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ తల్లిదండ్రులు అష్ట కష్టాలు పడి ఉన్నత విద్యలు చదివిస్తుంటే విద్యార్థులు, తమ కుమారులపై ఆధారపడిన తల్లిదండ్రుల జీవితాలు ఆగమవుతాయని అన్నారు. ఒకసారి యువతపై కేసులు నమోదైతే ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు సాధించినప్పటికీ వారిపై రిమార్కు అలానే ఉంటుందని ఒక్కసారి రిమార్కు వస్తే ఎంతటి ఉద్యోగానికైనా వారు అనర్హతనే అని తెలిపారు. ఇప్పటికైనా మత్తు పదార్థాలను వీడాలని ఆమె కోరారు. మత్తు పదార్థాలను సేవించిన, విక్రయించిన వెంటనే 8712658740, 9182819684, 7093755115 అనే నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె తెలిపారు.

**అధికారులకు రివార్డులు అందజేస్తాం :**

రోజు రోజుకు గంజాయి విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో చాకచక్యంగా నిత్యం గస్తి కాస్తు ఎప్పటికప్పుడు గంజాయి విక్రయాలు నిర్వహిస్తున్న విక్రయదారులను అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటున్న మేడ్చల్ ఎక్సైజ్ శాఖ అధికారులకు ఉన్నతాధికారులు రివార్డులు అందజేయనున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి తెలిపారు.

### ఒంటిమిట్ట లో టీటీడీ

## పారిశుధ్య శాఖ సేవలు బేష్...

**- దాదాపు 3500 మంది సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులు**

**- ఎప్పటికప్పుడు కళ్యాణ వేదిక ఆలయం మాడవీధులు పరిశుభ్రంగా ఉంచడానికి కార్యాచరణ.**



**ఒంటిమిట్ట** ఆంధ్ర అయోధ్య, ఏకశిలా నగరం అయినా ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది ఈ నేపద్యంలో "క్లీన్లి నెస్ ఇస్ నెక్స్ట్ టు గాడ్లి నెస్ "అంటే పరిశుభ్రత దైవత్వం తర్వాత స్థానంలో ఉంటుందని అర్థం.ఈ వాక్యాన్ని జాతి పిత మహాత్మా గాంధీ అన్నారు. ఈ వాక్యాన్ని నిజం చేస్తూ టిటిడి పారిశుధ్య శాఖ వారు టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు, టీటీడీ ఈవో జె శ్యామలరావు, టిటిడి అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు టీటీడీ జేఈవో వి వీరబ్రహ్మం కార్యాచరణలో టిటిడి హెల్త్ ఆఫీసర్ బి సునీల్ కుమార్ హెల్త్ యూనిట్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవానికి తమదైన శైలిలో ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు పారిశుధ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య శాఖ వారు తమ సేవలను అందిస్తున్నారు.పురవీధులను, వాహనాలు ఊరేగే మాడవీధులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడానికి అహర్నిశలు పాటుపడ్డారు. ఈ మహాక్రతువులో దాదాపుగా 3500 మంది పారిశుధ్య కార్మికులు తమ సేవలను అందిస్తున్నారు. ముఖ్యంగా దాదాపుగా 60 వేల మంది భక్తులు వేచి ఉండడానికి ఏర్పాటుచేసిన 147 గ్యాలరీలలో, 11 ప్రాంతాలలో ఏర్పాటుచేసిన షెడ్లలో అన్న ప్రసాదాలను వాటర్ బాటిళ్ల ను అందిస్తారు. ఆ అన్నప్రసాదాలు స్వీకరించిన తర్వాత వచ్చే చెత్తను అలాగే కాళీ వాటర్ బాటిళ్లను ఎప్పటికప్పుడు ఏరి వేయడానికి పారిశుధ్య కార్మికులు ఎల్లవేళలా నిమగ్నమై ఉంటారు.. అధిక సంఖ్యలో భక్తులు గుమ్మి గూడె చోట ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్లను జల్లి, ఫినాయిల్ ను పిచికారి చేసి అంటూ వ్యాధులు ప్రబలకుండా ముఖ్యపాత్ర పోషించారు. పారిశుద్ధ్యనికే అధిక ప్రాధాన్యతను ఇచ్చి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు. గతంలో కంటే ఈసారి పారిశుధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని భక్తులందరూ టిటిడి పారిశుద్ధ శాఖ సేవలు బేష్ బేష్ అంటున్నారు.

## గంగాభవానికి డాక్టరేట్ ప్రధానం

**తిరుపతి** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని ఎస్ గంగాభవానికి డాక్టరేట్ ప్రధానం చేస్తున్నట్టు ఎగ్జామినేషన్ డీన్ ప్రొఫెసర్ జీవనజ్యోతి ఒక ప్రకటనలో తెలియజేశారు. గంగ భవాని గ్రామర్ ఇన్ సి.బి.ఎస్.ఈ ఇంగ్లీష్ కారిక్యులం అట్ సెకండరీ లెవెల్ యాన్ అనలిటికల్ స్టడీ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని ప్రొఫెసర్ హరి పద్మ రాణి పర్యవేక్షణలో సమర్పించారు.

## హిందు దేవుళ్ళ పై చిల్లర స్కిట్స్ చేస్తున్నారు

బాలాపూర్ (ప్రశ్న న్యూస్) హిందూ దేవుళ్ళపై రకరకాల అసభ్యకర వ్యాఖ్యలతో హిందు సమాజం మనోభావాలు దెబ్బతింటున్నాయని రాష్ట్రీయ వానరసేన సభ్యులు వండిపడ్డారు. గతంలో వచ్చిన బావగారు బాగున్నారా అనే పేరుతో వచ్చిన సినిమాలోని సీన్ ను రీక్రియేట్ చేసిన సుధీర్, నంది కొమ్ముల్లో నుంచి చూస్తే రంభ కనిపిస్తుందనే సీన్ సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న స్కిట్ పై సుడిగాలి సుధీర్, యంకర్ రవి పై పిర్యాదు చేయడం జరిగిందని రాష్ట్రీయ వానరసేన సభ్యులు తెలిపారు. దీనిపై సుధీర్, రవి వెంటనే హిందూ సమాజాని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో న్యాయపరంగా ఎదుర్కోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు.

## సీతారామ ప్రాజెక్టును పరిశీలించిన బిజెపి జాతీయ కార్యదర్శి, కేరళ ఇన్చార్జి గోలి మధుసూదన్ రెడ్డి



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) మండలంలో బిజెపి జాతీయ కార్యదర్శి కేరళ ఇన్చార్జి మధుసూదన్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయం పూర్తిగా వర్షాధారం మీద ఆధారపడిన జిల్లా కాబట్టి గోదావరి జలాలను సీతారాం ప్రాజెక్టు ద్వారా ఈ జిల్లాలో ఉన్న అన్ని చెరువులు కి ముందుగా నీరు ఇవ్వాలన్నారు. ఈ స్థానికంగా ఉన్న వారికి వ్యవసాయ భూములు కోల్పోయిన వాళ్ళకు నీళ్లు ఇవ్వకుండా సాగర్ నీళ్లు వస్తున్న కాలువకే మళ్లీ గోదావరి నీళ్లు తీసుకుపోయి కలపటం ఇది దుర్మార్గమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు పక్షపాతంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని, తక్షణమే జిల్లాలో ఉన్న చెరువులు అన్నిటికీ కూడా కాలువలు తీసి నీళ్లు ఇవ్వాలని లేకపోతే బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా పంటల బీమా ప్రవేశపెట్టకుండా రైతులను మోసం చేసి పంటలకు బోనస్ ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలను ఇచ్చి ఈరోజు చేతులెత్తేసినది. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఛీ కొడుతున్నారు అతి తొందరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని మసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, బిజెపి జిల్లా నాయకులు నున్న రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, చంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాగుడు తిరుగుడేనా అని కొడుకును తిట్టిన తండ్రి

### కట్టెతోని మెడ మీద కొట్టిన కొడుకు

### అక్కడికక్కడే మృతి చెందిన తండ్రి



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) తాగి ఇంటికి వచ్చిన కొడుకును మందలించాడు ఆ తండ్రి, కోపంతో రగిలిపోయిన కొడుకు కట్టే తోటి మెడ మీద బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు ఆ తండ్రి. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కుంచపు కనకయ్య(50) తన ఇంటి ముందు కూర్చొని ఉండగా ఇంటి పక్కనే జరుగుతున్న పెళ్లికి వెళ్లి ఇంటికి వచ్చిన కనకయ్య కొడుకు పరశురాములు తాగి ఉండడం చూసి తండ్రి తాగడం తిరగడం ఎందుకు అని మందలించాడు. మాట మాట పెరగడంతో ఇది విన్న కనకయ్య తల్లి రాజవ్వ మనుమడిని, కొడుకుని లొల్లి పెట్టుకోవద్దని మందలించింది. ఇద్దరి మధ్య మాట పెరగడంతో కోపంతో పరుశరాములు పక్కనే ఉన్న కట్టే తీసుకొని తండ్రి కనకయ్య పై దాడి చేశాడు. బలంగా మెడ మీద కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు కనకయ్య. స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా కనుకయ్యను అంబులెన్స్ లో తీసుకు వెళుతున్న సమయంలో మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే కి ఘన నివాళులు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి



నంద్యాల (ప్రశ్న న్యూస్ )దళితులు మహిళలు ఇతర వెనుకబడిన వర్గాల అభ్యున్నతకి కృషి చేసిన మహాత్మా జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్త అని ఆయన అడుగుజాడలే స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కలెక్టర్ రాజకుమారి అన్నారు. పట్టణం పద్మావతి నగర్ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే కుల, మత వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయ వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. 1848లో ఆడపిల్లల విద్యాభ్యాసం కోసం ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి పాఠశాలను ప్రారంభించారు. ఆడపిల్లలకు మంచి చదువు అందిస్తే తన కోసమే కాదు తన కుటుంబ సభ్యులందరినీ విద్యావంతులను చేసే బాధ్యత తీసుకుంటుందనే ఉద్దేశంతోనే ఆనాడే ఆడపిల్లల కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారంభించారు. మహాత్మ జ్యోతిబాపూలే సతీమణితో కలిసి మహిళా విద్యా వ్యవస్థకు పునాదివేసారన్నారు. ఆడపిల్లల చదువుకు శ్రీకారం చుట్టి అనేక గ్రంధాలు రచించారని ఆ పుస్తకాలన్నీ విద్యార్థులు అభ్యసిస్తే మరిన్ని విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు రమణయ్య గౌడ్, శ్రీనివాసులు, పులి కొండన్న, గుర్రప్ప, పృథ్వీరాజ్ యాదవ్, గురం లక్ష్మి, విజయ గౌరీ, జిల్లెల్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ గుడి చెరువులో మహిళ మృతదేహం

### - వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని గుడి చెరువులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉందని సమాచారం అందుకున్న వేములవాడ పట్టణ పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి చూడగా వయస్సు సుమారు 35-40 సంవత్సరాలు ఉంటుందని, దాదాపు నాలుగైదు రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చని, మృతురాలు బ్లాక్ కలర్ టాప్ వేసుకుందని,మృతురాలి వివరాలు ఎవరికైనా తెలిస్తే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని,లేదా 8712656413 నంబర్ కు సమాచారం అందించాలని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

## భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయబోతున్నాం పొంగులేటి



ములుగు (ప్రశ్న న్యూస్) భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయబోతున్నాం పొంగులేటి తెలంగాణ భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మణుగూరు ప్రజాభవన్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు గత ప్రభుత్వంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. రైతును రాజును చేస్తామని గత ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందని పోడు పట్టాల సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# స్వచ్ఛ నగరం కోసం ప్రముఖులు వ్యాపారస్తులు భాగస్వామ్యం కావాలి: మేయర్ సజిలా



గుంటూరు (ప్రశ్న న్యూస్ )నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దుకోవడానికి జిఎంసి చేస్తున్న కృషిలో నగర ప్రముఖులు, వివిధ వ్యాపార సంస్థలు భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ సజిలా పిలుపునిచ్చారు. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు నగరపాలక సంస్థకు అందించిన 50 పుష్ కాట్స్ ని కమిషనర్ పులి శ్రీనివాసులు , యం ఎల్ ఎ నసీర్ అహ్మద్, యం ఎల్ ఎ రామాంజనేయులు, యం ఎల్ ఎ మాధవి తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు జిఎం అశోక్ కుమార్ తో కలిసి ప్రజారోగ్య కార్మికులకు అందించారు.ఈ సందర్భంగా ఇంచార్జి మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్ఫూర్తితో గుంటూరు నగరాన్నినగర ప్రజల సహకారంతో స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుకుంటామన్నారు. నగరంలోని నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం, గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా గుంటూరు నగరంలోని తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ వారిని ప్రజారోగ్య రక్షణలో కీలకమైన పారిశుధ్య మెరుగుకు అవసరమైన పుష్ కాట్స్ కావాలన్న వెంటనే అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నగర ప్రముఖుల చేయూత ద్వారా నగరాన్ని మరింత వేగంగా అభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమాలు విరివిగా చేపడతామన్నారు. తూర్పు నియోజకవర్గ యం ఎల్ ఎ మాట్లాడుతూ శర వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు నగరంలో మౌలిక వసతుల కల్పనకు తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ వంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న %ూ%-4 ద్వారా గుంటూరులో కూడా అన్ని వర్గాల అభివృద్ధి దోహదపడుతుందని తెలిపారు.ప్రత్తిపాడు యం ఎల్ ఎ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరిన వారు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలన్న ముఖ్యమంత్రి స్ఫూర్తితో రాష్ట్రంలో ఇప్పటికే అనేక మంది, సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ అందించిన పుష్ కాట్స్ గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చుకోవడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు.తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ జనరల మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగానికి పుష్ కాట్స్ అందించడం ఆనందంగా ఉందని, రానున్న కాలంలో కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిఎంఒహెచ్ డాక్టర్ అమృతం, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో సిటీ స్కాన్ సదుపాయాన్ని ఏర్పాటు చేసిన: జిల్లా కలెక్టర్



గద్వాల్ (ప్రశ్న న్యూస్)ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు,తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన రోగ నిర్ధారణకు ఉపయోగపడే సి.టి స్కాన్ సదుపాయాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ నందు రేడియాలజీ ల్యాబ్ లోని 2.5 కోట్ల రూపాయల విలువైన సి.టీ స్కాన్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన రోగ నిర్ధారణ సేవలను అందించడానికి అత్యాధునిక కంప్యూటరైజ్డ్ టోమోగ్రఫీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రోగులకు నాణ్యమైన, ఖచ్చితమైన రోగనిర్ణయ సేవలు అందించవచ్చని, సూక్ష్మమైన లోపాలను కూడా ఇది గుర్తించగలదని తెలిపారు. దీని ద్వారా రోగులకు తగిన వైద్య చికిత్సలు వేగంగా అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో సి టీ స్కాన్ పరీక్షల కోసం ప్రజలు ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అదే సౌకర్యం స్థానికంగా లభించడంతో ప్రజలు సమయం, ఖర్చును ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో ఈ సేవలు లభించడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు పొందాలన్న దృష్టికోణంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. సి.టి స్కాన్ యంత్రం ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. సాధారణంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో మాత్రమే ఉండే అత్యాధునిక సి.టి స్కాన్ యంత్రాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తునట్లు తెలిపారు. ఇది ప్రజల ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సి టీ స్కాన్ సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు బయటకు వెళ్లకుండా,సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకుంటూ,అవసరమైన వైద్య నిర్ధారణ సేవలు స్థానికంగానే పొందగలుగుతారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సిటి స్కాన్ ఏర్పాటుతో పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గనుందని, ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ మేరా దోస్త్ తు హే మేరీ జాన్..

**దేవుడు కలిపిన బంధం, అన్నదమ్ముల ఆత్మీయ అనుబంధం.**

**సోమ పెదాల మీద "ఆనందం"**

**రాగిరి మనస్సులో "సోమ శిల"నామస్మరణం.**

**మొన్న పడ్డ వర్షానికి మసైపొయిన మాయదారి దిష్టి.**

**డౌన్ డౌన్ అన్నచేతులే, ఆలింగనం చేసుకోవడం అందర్నీ ఆశ్చర్య పరిచింది.**

**తూ కౌన్ హై రే అన్న మాటలకు, తు హే మేరీ బాయ్ అంటూ**

**నవ్వుల పువ్వులు కురిశాయి.**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో సమస్యలే కాదు,సంబంధాలు కూడా కలుస్తాయి.మనిషి జీవితంలో క్షణికావేశంలో ఎన్నో నిర్ణయాలు తీసుకోవడం వల్ల భవిష్యత్తు తలకిందులు అవుతుంది.బోయిన్ పల్లిలో పది రోజుల క్రితం జరిగిన గొడవ నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ వర్సెస్ సికింద్రాబాద్ వెజిటేబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడికి మధ్య తారాస్థాయిలో ఓ యుద్ధమే చోటు చేసుకుంది. చిన్నపాటి వివాదం చినికి చినికి గాలి వానగా మారి ఇద్దరి పెద్ద మనుషుల మధ్య దూరాన్ని పెంచేసింది.గడిచిన వారం రోజుల పాటు బోయిన్ పల్లి మార్కెట్లో కమీషన్ దార్లు వ్యాపారం బిక్కు బిక్కు మనిలావాదేవీలు నిర్వహించడం, కమిటీ,అధికారులు "తగ్గేదెలా అంటూ"చట్టం తన పని తానే చేసుకుంటుంది అంటూ నవరసాలు చూపించారు.డాక్టర్ బీ.ఆర్.అంబెద్కర్ కూరగాయల మార్కెట్ లో "174"మంది దుకాణాల యజమానులు గతంలో ఎప్పుడూ చోటు చేసుకోని సంఘటనలు పదే పదే పునరావృతం కావడం అందర్నీ ఆశ్చర్య పరిచింది.మరో విషయం ఏమిటంటే మార్కెటింగ్ శాఖ అధికారులు కూడా బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో ఏం జరిగుతుందో ప్రత్యేకంగా ఏఎంసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.కానీ ఎవ్వరూ ఊహించని విధంగా మార్కెట్లో "పిడుగు"పడిన్నట్లు ఒక్కసారిగా కమిటీ వర్సెస్ అసోసియేషన్ వార్ వాయిదాల పద్ధతిలో పురుడు పోసుకుంది.దినం దినం మార్కెట్ పరువూ ప్రతిష్ఠకు భంగం కల్గుతుంది అని ఆ దేవుడే ఈ దేవుడి రూపంలో ఇద్దరు పెద్ద మనుషులను ఒక్కటి చేసి గొప్ప వానిగా మిగిలిపోయిన ఆ గొప్ప వ్యక్తే బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవేందర్.గత కొన్ని రోజులుగా మార్కెట్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలుసుకొని రంగంలోకి దిగి ఇద్దర్నీ ఒక్కటి చేసి, జీవితంలో ఎన్నో కొల్పోయిన వారిని చూశాం.కానీ ఇరువురు ఎడమొహం పెడమొహంగా ఉండి ఏం సాధిస్తారు అంటూ నేను ఇద్దరి మధ్యలో వారిధినినా మాట వినండి అని ఇద్దర్నీ కలిపి ఒక్కటి చేసిన వ్యక్తి "దేవుడు", కలిసిన సెకన్లో ఇద్దరు కలిసి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని నవ్వుల పువ్వులు వారి మధ్యలో కురిశాయి.కాసేపు కమిటీ కార్యాలయంలో చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు అండ్ సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి పలు విషయాలపై చర్చించారు.ఇకముందు బోయిన్ పల్లి మార్కెట్లో ఎటు వంటి ఇబ్బందులకు వేదిక కాకూడదు అంటూ నిర్ణయం తీసుకున్నారు.ఇద్దరం కలిసి మార్కెట్ ని ఎగసే కెరటంలా పై కెత్తాలని ఇరువురు అనుకున్నారు.ఏదేమైనా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో సమస్యలుతో పాటు వింత వింత విషయాలు కూడా వెలుగు చూస్తున్నాయి.అలాగే మార్కెట్ వర్గాలు ఇద్దరి స్నేహం చిరకాలం ఉండాలని, ఏఎంసీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ఛైర్మన్ వర్సెస్ అసోసియేషన్ అధ్యక్షుడు లా కలిసి ఉంటే అందరం ఆనందంగా ఉంటామని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటిని కలిసిన వాజేడు కాంగ్రెస్ నాయకులు

### పలు సమస్యలపై వినతి పత్రం అందజేత



వాజేడు(ప్రశ్న న్యూస్)ములుగు జిల్లా వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ములుగు జిల్లా వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు పిరుపాక నియోజకవర్గం లో కలసి వాజేడు మండల అభివృద్ధికి సహకరించాలి అంటూ పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. వాజేడు మండల కేంద్రంలో ఉన్నటువంటి జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉందని దానిని వెంటనే కూల్చివేసి దాని స్థానంలో కొత్త భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల వాజేడు నుండి ములుగు వెంకటాపూర్ మండలానికి తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆ కళాశాల తరలింపును నిలుపుదల చేసి ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఈ ప్రాంతంలోనే కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు అదేవిధంగా వాజేడు మండల కేంద్రంలో ఉన్నటువంటి మండల పరిషత్ కార్యాలయాన్ని స్వార్థ బుద్ధితో ఇక్కడి ఆఫీసర్స్ వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండల పరిషత్ కార్యాలయాన్ని మండల కేంద్రంలోని నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరుతూ వాజేడు కాంగ్రెస్ పార్టీ తరపున వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాకర్లపూడి కళ్యాణ్ వాజేడు సొసైటీ ఉపాధ్యక్షులు జగన్నాథరాజు నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులు పోలూరి వేణు గొడుగులూరు మోహన్ రావు తల్లడి నాన్నబాబు తదితరులు పాల్గొన్నారు

# నేడు అగ్రహారంలో శ్రీ హనుమాన్ చిన్న జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**- ఆలయ ఈఓ : నాగారపు శ్రీనివాస్**

**- మూడు లక్షల రూపాయలతో భక్తులకు ఏర్పాట్లు**

**- సుమారు 50,000 మంది భక్తులు హాజరయ్యే అవకాశం**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో నేడు శనివారం నిర్వహించే హనుమాన్ చిన్న జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు లక్షల రూపాయలతో భక్తులకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. చిన్న జయంతి ఉత్సవాలకు సుమారుగా 50,000 మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ హనుమాన్ జయంతి ఉదయం :4-00 గం?లకు సుప్రభాతం. 4-30 ని?లకు సంకల్పం, మన్యసూక్త అభిషేకం,బాలభోగము, హారతి,మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ. 5-30 ని?లకు నుండి అభిషేకము, అర్చనలు. ఉ? 8-00 గం?లకు శ్రీవారి జెండా ఎత్తుట. ఉ఼ఎ 9-30 ని఼ఎల నుండి ఉత్సవ మూర్తులకు అభిషేకం. నిత్యహవనం, పూర్ణాహుతి, బలిహరణం. మధ్యాహ్నం 12-30 ని?లకు మహానివేదన, హారతి. 12-30 గం?లకు అన్నదాన కార్యక్రమము. సాయంత్రం :4-00 గం?లకు రథోత్సవం అష్టబలులు, జిష్టికుంబం, కుష్మాండబలి, గ్రామబలి. సా? 4-30 ని఼ఎలకు గ్రామోత్సవం, రథంపై స్వామి వారి ఊరేగింపు. రా? 7-00 ని?లకు ప్రార్థన, నివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదగోష్ఠి, రా? 8-00 ని?లకు భజనలు, సాంస్కృతిక కార్యక్రమములు, కావున తామెల్లరు విచ్చేసి అగ్రహారం శ్రీ జోడి అంజనేయస్వామి వారిని దర్శించి స్వామి వారి కృపాకటాక్ష వీక్షణములకు పాత్రులు కాగలరని గౌరిశెట్టి మహేందర్ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త అర్చకులు,ఆలయ సిబ్బంది, నాగారపు శ్రీనివాస్ కార్యనిర్వహణాధికారి కోరారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కార దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుంది

**- రాష్ట్ర మంత్రులు : దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్**

**- సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రులు**



వేములవాడ/సిరిసిల్ల,(ప్రశ్న న్యూస్) జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ,సమజాభివృద్ధి దిశగా వార్తలను పరిశోధించి ప్రజలకు అందించాలని రాష్ట్ర పరిశ్రమల,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సిరిసిల్ల పట్టణం లోని లహరి గ్రాండ్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆకుల జయంత్,ఆడెపు మహేందర్ లతో పాటు కార్యవర్గ సభ్యులచే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ లు మాట్లాడుతూ ముందుగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దేశంలో మీడియా ఫోర్త్ ఎస్టేట్ గా పని చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా పనిచేసేలా చూస్తుందన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం తరఫున సహకరిస్తామని,మండపల్లి లో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల్లో మౌలిక వసతులు కల్పించేలా నిధులు మంజూరుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వేల్ముల స్వరూప, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం సామాజిక వర్గానికి స్థలం కేటాయించాలని మంత్రి కి వినతి

**- కురుమ సంఘం జిల్లాధ్యక్షులు : ఏనుగుల కనుకయ్య**



ప్రశ్న న్యూస్, ఉమ్మడి కరీంనగర్(సిరిసిల్ల) రాజన్న సిరిసిల్ల జిల్లాలో 55000 వేలమంది జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గం ప్రజల సంక్షేమాభివృద్ధికి కురుమ సంఘం భవన నిర్మాణానికి,హాస్టల్ నిర్మాణానికి జిల్లా కేంద్రంలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని శుక్రవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కురుమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనుకయ్య కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. వారి వెంట నాయకులు సంబ లక్ష్మీరాజం ఉన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు 198వ జయంతి వేడుకలు

శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఓబీసీమోర్చా నేతలతో కలిసి శ్రీకాళహస్తి పట్టణంలో కోలాహలంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలతో అలంకరించి ఘనంగా పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11వ తేదీన జన్మించారు. ఆయన సుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త ఆలోచనాపరుడు కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు రచయిత,పూలే అంటరానితనం నిర్మూలన కోసం అహర్నిశలు పనిచేసారని కోలా ఆనంద్ తెలియజేశారు. మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి అవిరళ కృషి చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వాడవాడలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ,ఘనంగా 198 జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం నాయకులకు కార్యకర్తలకు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ తో పాటు జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,రాష్ట్ర ఓబీసీ మోర్చా సభ్యులు ఎస్వీ రమణ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపాలెం రవి అచ్చారి, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, పుచ్చకాయలు రమేష్ యాదవ్,సజ్జా హరీష్, గిరిధర్ సాయి, చైతన్య, కయ్యూరు తులసీ, వెంగళతూరు నాని, అబ్దుల్లా,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ అంటరానితనం,కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు సమాజంలో సగమైన మహిళలకు సమాన హక్కులు కల్పించాలని గళమెత్తిన యుగ పురుషుడు,సామాజిక అంతరాలపై తన కలంతో 'గులాంగిరి' ద్వారా యుద్ధశంఖం పూరించిన యోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని అన్నారు. అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారిని గౌరవించుకోవాలి అని భాస్కర్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ కో అప్షన్ మెంబర్ నవిన్ రెడ్డి, శైలెందర్,యూత్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్, రాజు కుమార్, రమేష్ యాదవ్, గిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల పోచంపల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలు

**స్వచ్ భారత్ నిర్వహించిన బిజెపి పార్టీ నాయకులు**



మేడ్చల్( ప్రశ్న న్యూస్) డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో గల హనుమాన్ మందిరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, భాజపా జిల్లా నాయుకులు అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రణజిత్ మోహన్, భాజపా నాయకులు జైతువాలా కిషన్, కృష్ణ, మహేష్ యువమోర్చ నాయకులు విక్రమ్, నవీన్,శ్రీకాంత్,అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి డి. కె. అరుణ

**- భారత ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికైన నందిని**

**- నల్లమల్ల నుండి బెహారాన్ వరకు**

**- అభినందిచిన పార్లమెంటు సభ్యురాలు డి. కె. అరుణ**



నాగర్‌కర్నూల్(ప్రశ్న న్యూస్) బెహరాన్ దేశంలో జరుగుతున్న యూత్ ఏసియన్ కబడ్డీ క్రీడలకు భారత కబడ్డీ జట్టు ఎంపిక శిక్షణకు నాగర్ కర్నూలు జిల్లా నల్లమల్ల ప్రాంతం పదిరగ్రామానికి చెందిన నందిని భారత కబడ్డీ జట్టు శిక్షణ కు ఎంపిక కావడం జరిగినది ఈ భారత ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికైన నందిని నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉర్కొండ మండల కేంద్రంలో అభినందన సభ ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం జనార్ధన్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్ పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ తెలిపారు మన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి భారతదేశానికి ప్రాతినిథ్యం వహించడం మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రం నుండి భారత కబడ్డీ జట్టు ప్రతినిత్యం వహిస్తున్నందుకు మనందరికీ ఎంతో గర్వ కారణం అని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తెలియజేశారు. ఈ భారత కబడ్డీ జట్టు శిక్షణకు ఎంపికైన క్రీడాకారి నందిని కి నా యొక్క పూర్తి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.

# అపెరల్ పార్క్ లో యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు

**యూనిట్ లో ఉత్పత్తి ప్రక్రియ విధానాన్ని పరిశీలన**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో పంక్చ్యుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్)యూనిట్ ను శుక్రవారం పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్లోని ఉద్యోగులతో ముచ్చటించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితె, అధికారులతో కలిసి మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

## ముంపు గ్రామాల ప్రజలు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) మిడ్ మానేరు, అనంతగిరి రిజర్వాయర్ కింద ముంపుకు గురైన (గుర్రంవాణిపల్లి, చీర్లవంచ, చింతలఠాణా, కొదురుపాక, రుద్రవరం, సంకెపల్లి, ఆరెపల్లి, అనుపురం, కొడిముంజ, వరదవెల్లి,శాభాష్ పల్లి) గ్రామాల ప్రజలు ఈ నెల 21వ తేదీ లోగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రకటనలో తెలిపారు. అనంతగిరి రిజర్వాయర్ మిడ్ మానేరు రిజర్వాయర్ ప్రాజెక్టులకు సంబంధించి ముంపుకు గురైన (గుర్రంవాణిపల్లి, చీర్లవంచ, చింతలఠాణా, కొదురుపాక, రుద్రవరం, సంకెపల్లి, ఆరెపల్లి,. అనుపురం, కొడిముంజ, వరదవెల్లి, శాభాష్ పల్లి) గ్రామాలకు చెందిన ప్రజల నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఈ నెల 11 వ తేదీ నుంచి 21 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి, అర్హత గల ముంపు గ్రామాల ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం మీసేవ కేంద్రంలో, జిల్లా వెబ్ సైట్ లో ధ్రువీకరణ పత్రాలు జతచేస్తూ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సిరిసిల్ల పట్టణం లోని లహరి గ్రాండ్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల జయంత్, ఆడెపు మహేందర్ లతో పాటు కార్యవర్గ సభ్యులచేత మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేపించారు. అనంతరం నూతన పాలకవర్గానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు మాట్లాడుతూ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దేశంలో ప్రెస్ ఫోర్త్ ఎస్టేట్ గా పని చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా పనిచేసేలా చూస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారాధిగా నిలిచి సత్య దూరమైన వార్తలను పరిశోధించి ప్రజలకు అందించాలని వారు సూచించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హాట్ హాట్‌గా తమన్నా..

## మరో స్పెషల్ సాంగ్‌తో వచ్చిన మిల్కీ బ్యూటీ



బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తుండగా.. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రైడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ఈ చిత్రంలో తమన్నా ఒక ప్రత్యేక గీతంలో (నషా సాంగ్) నటించబోతుంది. తాజాగా దీనికి సంబంధించిన పాటను చిత్రబృందం విడుదల చేసింది. నషా నషా అంటూ ఈ పాట సాగగా.. ఇందులో తమన్నా తన డాన్స్‌తో అలరించింది. ఈ సినిమాలో రితేష్ దేశ్‌ముఖ్, వాణి కపూర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్, క్రిషన్ కుమార్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

## మెగాస్టార్ చిరంజీవి చేస్తే తప్పు కానప్పుడు

# మేం చేస్తే తప్పేంటి : యాంకర్ రవి



ఈ మధ్య సెలబ్రిటీలు మతపరమైన చిక్కుల్లో పడుతున్న విషయం తెలిసిందే. లేడి సూపర్ స్టార్ నయనతార నుంచి మొదలుకొని తాజాగా మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ వరకు అందరు ఏదోక విషయంలో మతపరమైన చిక్కుల్లో పడి క్షమాపణలు చెప్పిన వారే ఉన్నారు. అయితే తాజాగా యాంకర్ రవి, సుడిగాలి సుధీర్ వివాదంలో చిక్కుకున్నారు. ఒక టీవీ షోలో భాగంగా వారు చేసిన ఒక స్కిట్ వలన హిందువుల మనోభవాలు దెబ్బతిన్నయంటూ కొందరు మత పెద్దలు వీరిద్దరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో దిగొచ్చిన యాంకర్ రవి వారికి క్షమాపణలు తెలిపాడు.ఒక షోలో భాగంగా.. సుడిగాలి సుధీర్‌ని రవి పట్టుకుని నంది విగ్రహం నుంచి చూస్తే శివుడు కనిపిస్తాడని చెప్పగా.. నాకు మాత్రం అమ్మాయి కనిపిస్తుందంటాడు సుధీర్. అయితే ఈ సన్నివేశం చిరంజీవి బావగారు బాగున్నారా చిత్రంలోనిది. ఇందులో నుంచి తీసుకుని రిపీట్ చేశాడు సుధీర్. అయితే ఈ స్కిట్‌పై పలు హిందు సంఘాలు భగ్గుమన్నాయి. మీ స్కిట్ హిందువులను కించపరిచేలా ఉందని.. దేవుల్లతో మీ స్కిట్‌లు ఏంటంటూ యాంకర్ రవితో పాటు సుధీర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కొందరు హిందూ ఆర్గనైజేషన్‌కి చెందిన వ్యక్తులు అయితే రవికి కాల్ చేసి మరి తిట్టారు. ఇక స్కిట్‌పై ఆగ్రహావేశాలు వెల్లువెత్తిన నేపథ్యంలో యూట్యూబ్ నుంచి ఆ వీడియోను డిలీట్ చేశారు. తాజాగా ఈ వివాదంపై యాంకర్ రవి క్షమాపణలు చెప్పాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బావగారు బాగున్నారా? మూవీలోని ఆ సీన్ ఇప్పటికీ యూట్యూబ్‌లో ఉంది. ఈ మూవీ వచ్చినప్పుడు చిరంజీవి చేసింది తప్పు అని చెప్పి ఉంటే మళ్లీ ఇలా చేసి ఉండేవాళ్లం కాదు. చిరంజీవి గారికి మేం అభిమానులం. ఆయన సినిమాల్లో ఏం చేస్తే బయట మేం కూడా అదే అనుసరిస్తాం. అయినా మేము ఏ దేవుడినీ కించపరచలేదు. పైగా నందీశ్వరుడిని స్టేజీపైకి తెచ్చినప్పుడు అందరం షూలు కింద విడిచేసి ఈ స్కిట్ చేశాం అంటూ రవి తెలిపాడు. అలాగే మీ మనోభావాలు దెబ్బతిన్నాయని ఆ వీడియోను యూట్యూబ్‌లో నుంచి తీసేశాం. మా వలన ఎవరైన భాదపడితే క్షమాపణలు కోరుతున్నామంటూ రవి చెప్పుకోచ్చాడు.

## జూన్‌లో రానున్న 'కన్నప్ప'



మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, అక్షయ్‌కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ఈ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని, ముఖ్యంగా పాటలు చక్కటి ప్రజాదరణ పొందాయని మేకర్స్ తెలిపారు.దఈ సినిమాలో అక్షయ్‌కుమార్, కాజల్ అగర్వాల్ శివపార్వతులుగా కనిపించనున్నారు. ప్రభాస్ రుద్రుడి పాత్రను పోషిస్తున్నారు. భారీ స్థాయిలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నామని మంచు విష్ణు తెలిపారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మించారు.

## సోషల్‌మీడియాలో

# నీచమైన పోస్టులు..

## – ఆగ్రహం వ్యక్తం చేసిన నటి త్రిష



సోషల్ మీడియా వేదికగా విషపూరితమైన పోస్టులు పెట్టేవారిపై తమిళ నటి త్రిష ఆగ్రహం వ్యక్తం చేసింది. అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ మూవీలో హీరోయిన్‌గా నటించింది త్రిష. అయితే ఈ సినిమా విషయంలో త్రిష వ్యక్తిగత జీవితాన్ని లాగి కొందరూ ఆకతాయిలు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసింది త్రిష.సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "విషపూరితమైన వ్యక్తులారా, అసలు మీ జీవితం ఎలా ఉంటుంది మీ జీవితంలో బాగా నిద్రపోతారా? సోషల్ మీడియాలో కూర్చొని ఇతరుల గురించి అర్థంలేని విషయాలు పోస్ట్ చేయడం నిజంగా మీకు సంతోషంగా అనిపిస్తుందా. ఇతరుల గురించి నీచమైన పోస్టులు పెట్టే మీతో పక్కనున్న వారికి చాలా ప్రమాదం. గుర్తుతెలియని ఈ పిరికిపందలను చూస్తుంటే బాధగా ఉంది. వీరిని దేవుడే రక్షించాలంటూ." త్రిష రాసుకోచ్చింది.

## మే నెలలో సమంత రెండో వివాహం..

***గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కుటుంబ సభ్యులు***



టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ సమంత. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో ఎంతో మంది మనసులని దోచుకుంది సమంత. కొన్నాళ్లపాటు ఈ భామ పర్సనల్ లైఫ్, కెరీర్ సజావుగానే సాగిన ఇటీవల మాత్రం కాస్త ట్రాక్ తప్పింది. నాగ చైతన్యతో విడాకులు, మయోసైటిస్ వ్యాధితో సమంత డిప్రెషన్‌లోకి వెళ్లింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. నాగ చైతన్యతో విడాకులు తర్వాత సమంత తెలుగు సినిమాలు చేయడం కూడా తగ్గించేశారు. బాలీవుడ్ సినిమాలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నట్టు అర్థమవుతుంది. సమంత హీరోయిన్‌గానే కాకుండా నిర్మాతగా కూడా ప్రయత్నిస్తుంది. సామ్ ఫస్ట్ టైమ్ నిర్మాతగా చేసిన తొలి చిత్రం శుభం టీజర్ ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. 'త్రాలాలా మూవింగ్ పిక్చ ర్స్' పేరుతో ఆమె సొంత ప్రొడక్షన్ హౌస్ ను స్థాపించి తొలి చిత్రంగా 'శుభం మూవీని ప్రేక్షకుల ముందుకు తెస్తుంది. అయితే గత కొద్ది రోజులుగా సమంత రెండో పెళ్లికి సంబంధించి చాలా వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ దర్శకుడు రాజు నిడుమోరుతో డేటింగ్ చేస్తోన్నట్టు ప్రచారం జరుగుతోంది.వీరిద్దరు చాలాకాలంగా ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి కూడా చేసుకుంటారని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం సమంత, రాజ్‌ల పెళ్లి మేలో ఉంటుందని ఫిలిం నగర్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఇరు కుటుంబ సభ్యులు కూడా వీరి పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని , ఇక పెళ్లి జరగడమే తరువాయి అని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు కాని, ప్రస్తుతం ఈ వార్త ఇంటర్నెట్‌లో కూడా తెగ హల్‌చల్ చేస్తుంది. నాగ చైతన్య ఇప్పటికే శోభితని వివాహం చేసుకొని సంతోషంగా వైవాహిక జీవితం గడుపుతుంది. కాని చైతూ నుండి విడిపోయినప్పటి నుండి సమంత సింగిల్‌గానే ఉంటుంది. ఆమె పెళ్లికి సంబంధించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నా కూడా దీనిపై సమంత ఇంత వరకు స్పందించింది లేదు.

# భాజపా ఆధ్వర్యంలో పలు వార్డులలో “ఛలో గావ్-ఛలో బస్తీ” కార్యక్రమాలు

- కేవలం 4 ఏళ్లలోనే జాతీయ పార్టీగా భాజపా ఖ్యాతి హర్షణీయం
- భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో భాజపా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా “ఛలో గావ్-ఛలో బస్తీ” కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు వార్డులలో భాజపా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిన కేవలం నాలుగేళ్లలోనే జాతీయ పార్టీగా ఖ్యాతి గడించడం హర్షణీయమని,పార్టీ పరిస్థితులను గుర్తు చేస్తూ, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధులను,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కార్యక్రమాలను నిర్వర్తించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 5 వ, 6వ,7వ,8 వ,18 వ, 13వ, 28వ, 20వ వార్డులలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు,కార్యకర్తలు,ఆయా వార్డుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా రావు పూలే

- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- భాజపా ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాజపా పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి,బహుజన చైతన్య దీప్తి,వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను భాజపా ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందంగా ఉందని,19 వ శతాబ్దంలోనే ప్రజలను చైతన్య పరచిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డమీద శ్రీనివాస్, భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణస్వామి, నాయకులు రేగుల శ్రీకాంత్, సగ్గు రాహుల్, తడుక రాజు, బుర్ర మనీష్ గౌడ్, జవ్వాది రాజశేఖర్, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్క్-ఓనర్ పథకాన్ని అమలు చేయాలి

- 10 శాతం యారన్ సబ్సిడీ ఇవ్వాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో శుక్రవారం పవర్ లూం కార్మికుల సమస్యలపై సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ కార్మికులకు వేతన ఒప్పందం ప్రకారం కూలీ ఇస్తూ,బోనస్ చట్టం అమలు చేసి,”వర్కర్ టు ఓనర్” పథకాన్ని అమలు చేయాలని,విద్యుత్ సమస్య పరిష్కరించి పవర్ లూంస్ త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలని, 2023 యారన్ సబ్సిడీ 10 శాతం వెంటనే ఇవ్వాలని, కనీస సౌకర్యాలైన మంచినీటి సౌకర్యం,టాయిలెట్ ల సౌకర్యం కల్పించాలని, కార్మిక శాఖ, జౌళి శాఖ వారు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారుఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా%×%అధ్యక్షులు అజ్జ వేణు, కెవి అనసూయ, మీసం లక్ష్మన్, గాజుల పోశెట్టి, తదితర ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

- వేములవాడ లో మహాత్మా జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి
- అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే దేశ మొదటి సంఘసంస్కర్తగా, దేశంలో ఉన్న అసమానతలను తొలగించడం కోసం విద్యను ప్రధానమైన ఆయుధంగా భావించి బడుగు బలహీన వర్గాలకు విద్యను ఆయుధంగా అందించిన మహనీయుడని కొనియాడారు. భారత దేశంలో స్త్రీలను వంటగదికే అంకితం చేసిన మనువాద కుట్ర నుంచి విముక్తి కలిగించే ఆయుధంగా విద్యను అందించడం కోసం సావిత్రిబాయి పూలేను మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, సిరిగిరి రామచందర్,బొడ్డు రాములు,గుండా థామస్, గుడిసె మనోజ్ కుమార్, గసికంటి ప్రభాకర్,జింక శ్రీధర్, రాగుల రాంప్రసాద్,గుడిసె కిషన్,సామర్ల ప్రతాప్, ముద్రకోల గణేష్,జింక శ్రీకాంత్,కొమ్ము రణధీర్, నేదురు జనార్ధన్,శంకర్ మల్యాల శంకర్,కొమ్ము తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఓ.సి. మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం పరిధిలోని చందుర్తి మండలం, జోగాపూర్ గ్రామానికి చెందిన కవితకు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం రూ. 1 లక్ష ఎల్.ఓ.సి.మంజూరుకు కృషి చేసి, ప్రొసీడింగ్ కాపీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన

- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి : తుమ్మల నాగేశ్వర రావు
- రూ. 34 కోట్లతో నేతన్న లకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి
- నేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 900 కోట్ల ఆర్డర్లు అందించాం
- అపెరల్ పార్క్ లో మరో పరిశ్రమ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు





వేములవాడ,(ప్రశ్న న్యూస్) నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో రూ.62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల లిపంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్)యూనిట్ నులి శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగులతో ముచ్చటించారు.

**- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ,** నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్,అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు,నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌళిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని,నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న రూ. 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు. చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని అన్నారు.



**- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,** గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు. సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని,దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల,లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం,రహదారుల సౌకర్యం,విద్యా,వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని,అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామని అన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.

**- బీసి సంక్షేమం,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,** బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో రూ.62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని,భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు.



రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్న లకే ప్రభుత్వం అందించిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు.



**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,** చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి చేశామని,మహిళా సంఘాలలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు ఉచిత 2 చీరలు పంపిణీ చేయాలనే నిర్ణయించి ఆ ఆర్డర్ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ ప్రాంతంలో కాటన్ పరిశ్రమ,పాలిస్టర్ పరిశ్రమ,అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని,
ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడ పట్టణంలో రూ. 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామని అన్నారు. అనంతరం పరిశ్రమలో శిక్షణ పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్,జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే,సెస్ ఛైర్మెన్ చిక్కాల రామారావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్,ప్రజా ప్రతినిధులు,ప్రజలు, కంపెనీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యకు విశేష కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే

- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని బీసీ సాధికారత సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సాధికారత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక ఉద్యమ కారుడిగా, సంఘ సంస్కర్తగా,వివక్ష నిర్మూలనకు, మహిళా విద్యకు విశేష కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ కనుకయ్య,లింగంపల్లి దేవయ్య,తూపుకారి సత్తయ్య, ఇల్లందుల వెంకటేష్, రామస్వామి గౌడ్,ఉయ్యాల భూమయ్య,ఎట్టము సాయికృష్ణ,మ్యాన రాజేష్, నిమ్మగడ్డ శ్రీనివాస్,ఒన్నారపు దేవయ్య,చెను హేలపతి,చందు,ముద్రకోల గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేరుద్దాం

## వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేరుద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగలో నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానులకు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిమహాత్మా జ్యోతిరావు పూలేను ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం రావాలంటే రాజ్యాధికారం దక్కాలన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీల వారు బీసీలకు మంచి ప్రాధాన్యత ఇవ్వాలని బాలాజీ ప్రసాద్ రెడ్డి కోరారు. రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవడానికి బీసీలు అందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, మునిరామిరెడ్డి, మోహన్,మారి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నరకప్రాయం
# – అదుపులేని ట్రాఫిక్ సమస్య

- గతుకుల రోడ్లతో తీవ్ర ఇబ్బందులు
- ఫోటోగ్రాఫర్ల అవతారమెత్తిన ట్రాఫిక్ పోలీసులు
- రోడ్ల మరమత్తులు మరచిన సంబంధిత శాఖ
- నల్గొండ చౌరస్తా దాటడం సాహసోపేతమైన చిన్న పాటియుద్ధమే
- ఫ్లై ఓవర్ నిర్మాణంతో ఇరుకుగామారిన రోడ్లు
- పడుతు, లేస్తు రోడ్లపై ఫీట్లు చేస్తుంటే పోటోలు తీస్తు దోచుకుండున్న ప్రభుత్వం
- ముక్కుపిండి ట్యాక్సులు వసూలు చేస్తు కనీస మౌళిక సదుపాయాలను మరిచిన పాలకులు
- ఆర్థిక వనరుగా మాలిన ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థ



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** నగర రోడ్లు అధ్వానంగా మారాయి. గోతులు పడి, బురదతో నిండి నరకప్రాయంగా మారాయి. గత్యంతరం లేని ప్రజలు శిథిలమైన రోడ్లపైనే రాకపోకలు సాగిస్తు ఇబ్బందులకు గురవుచున్నారు. ప్రధాన, అంతర్గత, లింకు రోడ్లు అన్న తేడా లేకుండా ప్రతీ రోడ్డు రాళ్లు తేలి ప్రయాణానికి ఏ మాత్రం వీలు లేకుండా మారాయి. అయితే రోడ్ల మరమ్మతులకుగాను ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా నిధులు విడుదల చేయకపోవడం గమనార్హం. ఫలితంగా ఏ రోడ్డు చూసినా అధ్వా నంగా తయారై నరకప్రాయంగా మారింది.

### నల్గొండ చౌరస్తాలో నరకప్రాయం

పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్ కు చేరుకునే ప్రధాన రహదారి కావడంతో ముఖ్య కూడలైన నల్గొండ చౌరస్తాను దాటడం వాహణ చోధకులకు సాహసంతో కూడిన ఒక యుద్దమే. విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, శ్రీశైలం, నల్గొండ, నాగార్జున్ సాగర్, అచ్చంపేట, కల్వకుర్తి వంటి ప్రధాన కేంద్రాల నుండి నగరానికి రాకపోకలు సాగించాలంటే నల్గొండ చౌరస్తాను దాటాల్సిందే. ముఖ్యంగా ఇన్ని కేంద్రాల నుండి వచ్చే వాహణాలు ఈ కూడలిలో చిక్కుకు పోవడంతో అత్యవసర పరిస్థితులో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. అత్యంత ఇరుకైన రోడ్డుపై బస్సులు, కార్లు, ద్విచక్ర వాహణాలు, ఆటోలతో ఏర్పడిన ట్రాఫిక్ మూలంగా గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని వాహణచోదకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### రోడ్లపై పారుతున్న డ్రైనేజీలు

నగరంలో ఏ రోడ్డు చూసినా ఏముంది గర్వకారణం. గుంతలు, పగిలిన తారురోడ్లే ఎటు చూసినా జలాశయాల్లాంటి రహదారులే దర్శన మిస్తున్నాయి. హైదరాబాద్ నగరం నుండి శ్రీశైలం వెళ్ళే ప్రధాన రహధారిపై చంద్రాయన్ గుట్ట నుండి నల్గొండ చౌరస్తా వరకు నిర్మిస్తున్న ప్లైఓవర్ తో ఈ ప్రాంతంలో ప్రయాణించడం దారుణంగా మారింది. ప్లైఓవర్ నిర్మాణ పనుల వల్ల రోడ్డు మరి ఇరుకుగా మారడం, గుంతలు ఏర్పడి చిన్న పాటి జలాశయాలుగా ప్రయాణయోగ్యంగా లేనప్పటికి గత్యంతరం లేక ఈ ఇరుకు రోడ్లపై పడుతు, లేస్తు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని, ప్రయాణించడం గమనార్హం. పెరుగుచున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని ప్లైఓవర్ నిర్మాణం చేపట్టడం ఆహ్వానించదగ్గ విషయం అయినప్పటికి తాత్కాలిక మరమ్మతులు కూడా చేయలేని నిర్లక్ష్యం సహించరాని విషయమని ప్రజలు విమర్శిస్తున్నారు. కనీసం రోడ్లను మరమత్తులు చేయించలేని ప్రభుత్వం ట్రాఫిక్ ను క్రమబద్దీకరించాల్సిన ట్రాఫిక్ పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసి వారిని పోటోగ్రాఫర్లుగా మార్చి గుంతల్లో పడుతు లేస్తు ప్రయాణిస్తున్న వాహణచోదకులపై ఉసిగొల్పి ట్రాఫిక్ పోలిసింగ్ వ్యవస్థను ఒక ఆర్థికవనరుగా మార్చుకోరడం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని ప్రజలు నిట్టూర్పుతున్నారు. నగరంలో రహదారులు పూర్తిగా ఛిద్రమయ్యాయని, ఇలాంటి రోడ్లపై ప్రయాణాలు సాగించడం ఎలా అని ఆయా ప్రాంతాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ప్లైఓవర్ నిర్మిస్తున్న చంచల్ గూడా సైదాబాద్ సంతోష్ నగర్ మార్గంలో రోడ్లపై గుంతలు ఏర్పడం, ప్లైఓవర్ నిర్మాణ సామాగ్రి రోడ్లపై ఉంచడంతో ప్రత్యమ్నయ మార్గాన్ని ఏర్పాటు చేయక పోవడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలిచిపోవడంతో రహదార్లు శిథిలమైపోయాయి. రోడ్లపై ఏర్పడిన గుంతలో వర్షపు నీరు చేరి నీటి మడుగులుగా మారడంతో దోమల వ్యాప్తిచెంది అంటురోగాలు ప్రభలే ప్రమాధం పోంచి ఉంది. అలాగే వాహదారులు ఈ గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం ఎక్కడో ఒకచోట ఇలాంటి ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. ఇటీవల కాలంలో తరచు కురుస్తున్న భారీ వర్షాల వల్ల రహదారులు మరింత ఛిద్రంగా మారి నడిచేందుకు కూడా వీలులేకుండా పోతోంది. రోడ్లకు కనీసం మరమ్మతులు నిర్వహించాలని ఆయా పరిసర ప్రాంతవాసులు కోరుతున్నారు. రోడ్ల దుస్థితిపై పలు ప్రాంతానికి చెందిన ప్రజలు తమ రహధార్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రజల ముక్కుపిండి ట్యాక్స్ లు వసూల్ చేస్తున్న ప్రభుత్వం కనీస మౌళిక వసతులు సమకూర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శలు వినిపిస్తున్నాయి. తమ విధులను విస్మరించి కెమెరాలతో రోడ్లపై దొంగచాటుగా పోటోలు తీస్తు ప్రజల హక్కులను హరిస్తున్న పోలీసులకు రోడ్ల దుస్థితి కనపడడం లేదా ఆని ప్రశ్నిస్తున్నారు. నగరంలో అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్ సమస్యకు పోలీసులే భాధ్యులు. గతుకుల రోడ్లను మరమత్తులు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి ట్రాఫిక్ నిబంధలను పాటిస్తు వాటిని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే ఎవరికి అభ్యంతరం ఉండదని ప్రభుత్వానికి ప్రజలు సూచిస్తున్నారు. కాని ప్రస్తుత పరిస్థితులో మార్పులేక పోగా చాలాన్ల రూపంలో దోచుకుంటున్న ప్రభుత్వానికి గత ప్రభుత్వాల గతే పడుతుందని హెచ్చరిస్తున్నారు.

# జగిత్యాల కలెక్టరేట్ కాంప్లెక్స్ లో కరప్షన్

-ట్రెజరీ విభాగంలో అవినీతి నిరోధకశాఖ దాడులు

కోరుట్ల పోలీస్ కానిస్టేబుల్ నుంచి రూ.7,000 లంచం తీసుకున్న ట్రెజరీ సీనియర్ అసిస్టెంట్

-కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ డబ్బులు రూ. లక్షా ఏడు వేల కోసం కోరుట్ల పోలీస్ కానిస్టేబుల్ నుంచి లంచం

-రూ.7,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సీనియర్ అసిస్టెంట్ రఘు కుమార్



**జగిత్యాల జిల్లా బ్యూరో (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ట్రెజరీ విభాగంలో ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు చేశారు. ఈ దాడుల్లో ట్రెజరీ కార్యాలయంలో పని చేస్తున్న రఘు కుమార్ సీనియర్ అసిస్టెంట్ రూ. 7వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. బాధితుడు కోరుట్ల పోలీస్ కానిస్టేబుల్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ డబ్బుల కోసం జిల్లా ట్రెజరీ శాఖ వెళితే, అక్కడి సీనియర్ అసిస్టెంట్ రఘుకుమార్ లంచం ఇస్తేనే పని జరుగుతుందని, రూ. 7వేలు డిమాండ్ చేశారని బాధితుడు కోరుట్ల పోలీస్ కానిస్టేబుల్ ఏసీబీ అధికారులతో మొరపెట్టుకున్నారు. అయితే బాధితుడి ఖాతాలో 2025 ఫిబ్రవరి 25 తేదీన, లక్షా ఏడు వేల రూపాయలు పడడంతో తనకు ఇస్తానన్న 7 వేల రూపాయలు ఇవ్వాలంటూ అనేక సార్లు ఫోన్ చేయడంతో బాధితుడు కోరుట్ల పోలీస్ కానిస్టేబుల్ విసిగిపోయి ఏసీబీ అధికారులను ఆశ్రయించారని తెలిపారు. దీంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి జిల్లా ట్రెజరీ శాఖ సీనియర్ అసిస్టెంట్ రఘు కుమార్ ను పకడ్బందీగా పట్టుకున్నారు.

# పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు..

## కవిత బహిరంగ క్షమాపణ చెప్పాలని జనసేన డిమాండ్



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదని, దురదృష్టవశాత్తు ఆయన ఉప ముఖ్యమంత్రి అయ్యారన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తెలంగాణ జనసేన మండిపడింది. పవన్ గురించి మాట్లాడే నైతిక హక్కు కవితకు లేదని తెలంగాణ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ శంకర్‌గౌడ్ అన్నారు. వెంటనే ఆమె బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ గురించి మాట్లాడే అర్హత ఎవరికీ లేదన్నారు. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లిన కవితకు పవన్ గురించి మాట్లాడే హక్కులేదని, కవిత నోరు అదుపులో పెట్టుకోవాలని శంకర్‌గౌడ్ హెచ్చరించారు.

# కెసిఆర్ ని మరిచిపోయిన తెలంగాణ ప్రజలు

- అధికారంలో ఉన్న ఫామ్ హౌస్, లేకున్నా ఫామ్ హౌస్ కే పరిమితం
- ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ పూర్తిగా విఫలం
- ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన మాజీ ముఖ్యమంత్రి అంటూ ప్రజల విమర్శలు
- ఓట్ల కోసమే సంక్షేమ పథకాలు తప్ప ప్రజల జీవన గతిని మార్చని నేత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజలు మార్పు కోరుకుంటేనే అధికారంలోకి వస్తామని మాత్రమే బీఆర్ఎస్ నేత కేసీఆర్ బలంగా నమ్ముతున్నట్లుంది. అందుకే దాదాపు పదిహేడు నెలల నుంచి ఆయన ఫాం హౌస్ కే పరిమితమయ్యారు. మాజీ ముఖ్యమంత్రి అయ్యి ఉండి కూడా ప్రజల సమస్యలపై స్పందించకపోవడంతో ప్రజలు కెసిఆర్ ను మరిచిపోయారు. దానికి తోడు కాగ్ రిపోర్టులో దాదాపు 3 లక్షల కోట్ల వరకు ప్రజాధనం కేసీఆర్ దోచుకున్నారని జోరుగా ప్రచారం సాగడంతో జనంలోకి పెద్దగా వచ్చేందుకు ఆయన ఇష్టపడటం లేదు. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎంతగా తిరిగినా, ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు తనను విశ్వసించలేదన్న భావనతో కేసీఆర్ ఉన్నారనిపిస్తుంది. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో ఒక్కసీటును కూడా గెలుచుకోలేకపోయామని భావించిన కేసీఆర్ జనంలోకి రావడం తొందరపడినట్లే అవుతుందని ఫిక్స్ అయిపోతున్నట్లు కనిపిస్తుంది. అందుకే ఆయన ఫాం హౌస్ ను వదిలి బయటకు రావడం లేదు. దానితో కెసిఆర్ పేరును ప్రజల మనసు నుండి తొలగింపునకు రేవంత్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

### పని ఉంటే మాత్రం..

ఏదైనా పని ఉంటే నేతలను మాత్రమే తన వద్దకు రప్పించుకుంటున్నారు కానీ ఆయన కనీసం హైదరాబాద్ కు కూడా రావడం లేదు. ఏదైనా మెడికల్ చెకప్ లకు మాత్రమే అప్పుడప్పుడు హైదరాబాద్ కు వచ్చి వెళుతున్నారు తప్పించి ఫాం హౌస్ లో ఉంటూ వ్యవసాయ పనుల్లోనే నిమగ్నమయ్యారు. అందులోనే ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ వీలు చిక్కినప్పుడల్లా ఫాం హౌస్ కి వెళ్లి గడిపి వచ్చే వారు అలాగే ఫామ్ హౌస్ ముఖ్యమంత్రి అన్న పేరును కూడా సంపాదించుకున్నారు. అలాంటిది పార్టీ 2023 ఎన్నికలలో ఓటమి తర్వాత ఇక తెలంగాణలో సమస్యల గురించి అసలు పట్టించుకోవడం లేదు. గతంలో నల్లగొండ జిల్లాకు వచ్చి రైతుల సమస్యలపై గళం విప్పి వెళ్లడం మినహాయించి పెద్దగా ఆయన బయటకు వచ్చింది లేదు.

### అసెంబ్లీ సమావేశాలకు..

ఇక అసెంబ్లీ సమావేశాలకు కూడా ఆయన రావడం మానుకున్నారు. హాజరు వేయించుకోవాలని గవర్నర్ ప్రసంగం రోజు తప్పించి మిగిలిన రోజులు మళ్లీ షరా మామూలే. అసెంబ్లీలోనూ కేటీఆర్, హరీశ్ రావులు మాత్రమే బీఆర్ఎస్ తరుపున మాట్లాడుతున్నారు. ప్రజాసమస్యలను లేవనెత్తుతున్నారు. కేసీఆర్ మాత్రం ప్రజలు తన విలువ తెలుసుకోవాలని భావిస్తున్నట్లుంది. తాను ఉన్నప్పుడు ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిందీ ప్రజలు గుర్తుకు తెచ్చుకుని మరీ వారి మనసుల్లో మార్పు రావాలని, మనం ఎంతగా విమర్శలు చేసినా అవి గాలికి పోతాయి తప్పించి ప్రజలు పట్టించుకోరని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే సుదీర్ఘకాలం పార్టీ ఇన్నర్ మీటింగ్ లు తప్ప బయటకు మాత్రం కేసీఆర్ రావడం లేదంటున్నారు.

### కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పులే..

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పులే తనకు మళ్లీ అధికారాన్ని తెచ్చిపెడతాయని కేసీఆర్ భావిస్తున్నారు. అంతే తప్ప మనం గొంతు చించుకుని, ఎండనకా, వాననకా జనంలో తిరిగినా ఫలితం ఉండదని ఆయన తన అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు. తాము ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి గత ఎన్నికల్లో ప్రజలు ఓటేశారని, తిరిగి అదే ప్రజలు తనను గెలిపించి తీరతారన్న నమ్మకంతో గులాబీ బాస్ ఉన్నారు. ఇప్పటి నుండి వయ్యా ప్రయాసలకోర్చి జనంలోకి వెళ్లినా పెద్దగా ప్రయోజనం ఉండదని, కాంగ్రెస్ ను చేయాల్సిన తప్పులన్నీ చేయించేంత వరకూ వేచి ఉండటమే మంచిదని కేసీఆర్ నేతలతో అన్నట్లు తెలిసింది. మొత్తం మీద కేసీఆర్ ఇప్పట్లో జనంలోకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఈ నెలలో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు హాజరై తిరిగి ఫామ్ హౌస్ కే పరిమితం కానున్నారు.






# ఆస్తి పన్ను సమస్యలకు ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లో పరిష్కారం

## – అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆస్తి పన్నుకు సంబంధించిన సమస్యలను ఆరు నెలల్లోనే ఆన్‌లైన్ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. జీహెచ్ఎంసీకి ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి సముచిత న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ రెవెన్యూ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్లను అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. అభివృద్ధి పనుల కోసమే ఆస్తి పన్నును వినియోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్ పరిధిలో రికార్డు స్థాయిలో రూ. 2 వేల కోట్లకు పైగా ఆస్తి పన్ను వసూలైన విషయాన్ని గుర్తు చేశారు. నగరంలో చేపట్టిన జీఐఎస్ సర్వే ద్వారా 9 లక్షల ఆస్తుల సర్వే పూర్తయిందని, దీని ద్వారా ఆస్తి పన్ను వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 3 వేల కోట్లను లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588